తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి







## శ్రీశైలం మల్లన్న స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే



**దేవరకొండ, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:** శ్రీశైలం శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవాంర్లను దేవరకొండ ఎమ్మెల్యే రామావత్ రవీంద్ర కుమార్ కుటుంబ సమేతంగా ఆదివారం దర్శించుకొని, మల్లన్న స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవరకొండ నియోజకవర్గం ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు,

## మృతదేహం లభ్యం

**డిండి, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:** డిండి డ్యాం వద్ద సెల్ఫీ దిగుతూ ప్రమాదవశాత్తు మృతి చెందిన ఉడుత మనోజ్ మృతదేహం ఆదివారం లభ్యమయింది. ఇందుకు సంబంధించి డిండి ఎస్సై సురేష్ అందించిన వివరాల ప్రకారం హైదరాబాద్ కు చెందిన మనోజ్ డిండి డ్యాం వద్ద సెల్ఫీ దిగుతూ ప్రమాదవశాత్తు డ్యామ్ లో పడిపోయిన విషయం తెలిసిందే. కాగా పోలీసులు స్థానిక ముత్య సహకార సొసైటీ చైర్మన్ మేకల కాశన్న, ఉప సర్పంచి నూకం వెంకటేష్, ఏటి కృష్ణ, ఇతర జాలర్ల సహాయంతో మృతదేహాన్ని వెలికి తీసేందుకు గాలింపు చర్యలు ముమ్మరంగా చేపట్టగా ఎట్టకేలకు ఆదివారం ఉదయం ఏడు గంటల ప్రాంతంలో బ్రిడ్జి కింద కానాలలో ఇరుక్కుని ఉండగా వెలికి తీశారు. ఈ మేరకు మృతుడి మేనబావ విజయ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం దేవరకొండ ఏరియా ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అందజేసినట్టు ఎస్సై సురేష్ తెలిపారు. సహాయక చర్యల్లో సిఐ, తహశీల్దార్ పాల్గొన్నారు.

## బీబీనగర్ పెద్ద చెరువు పరిశీలించిన ఎమ్మెల్యే

**బీబీనగర్, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:**



వరుసగా కురుస్తున్న వర్షాలకు పెద్ద చెరువు అలుగు పోస్తుండడంతో ఆదివారం ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి చెరువు అలుగును, అక్కడ పరిస్థితిని పరిశీలించారు. పెద్ద చెరువు అలుగు ఉదృతంగా పోయడంతో పరిస్థితిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముందస్తుగా ఎలాంటి సంఘటనలు జరగకముందే తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## గిరిజనుల సంక్షేమానికి టీఆర్ఎస్ ప్రభుత్వం కృషిః ఎమ్మెల్యే భగత్

**హాలియా, ప్రభాతవార్త. సెప్టెంబర్ 11ః**







గిరిజనుల సంక్షేమానికి టీఆర్ఎస్ ప్రభుత్వం సీఎం కేసీఆర్ విశేషంగా కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. అదివారం హాలియా లక్ష్మి నర్సింహా గార్డెన్స్‌లో అల్ ఇండియా బంజారా సేవా సంఘం అధ్వర్యంలో ట్రైకాన్ చైర్మన్ రాంచందర్‌నాయక్ సన్మాన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం 500 జనాభా కలిగిన తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసిందని అదే విధంగా గిరిజనుల అర్ధికాభివృద్దికి కృసి చేస్తున్నారన్నారు. రాంచందర్‌నాయక్ మానాన్న గారి అడుగుజాడల్లో నడిచి నిత్యం పార్టీ కోసం గిరిజనుల అభివృద్ది కోసం పాలుటపడడం ద్వారానే సీఎం కేసీఆర్ మంత్రి జగదీశ్వర్‌రెడ్డి గుర్తించి వారి సేవలకు కానుకగా చైర్మన్ పదవి అప్పగించారని పేర్కొన్నారు. అదే విధంగా ట్రైకాన్ చైర్మన్ రాంచందర్‌నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో గిరిజనుల అభివృద్దికి పోడు భూముల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని సీఎం కేసీఆర్ హైదరాబాద్‌లో బంజారా భవనం కోసం ఎకరం స్థలం కేటాయించి 53 కోట్లు విడుదల చేయడం సంతోషదాయకమన్నారు. అవకాశం కల్పించిన సీఎం కేసీఆర్‌కు, మంత్రి జగదీశ్వర్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. అంతకు ముందు హాలియా పురవీధుల్లో వెంట లంబాడ నృత్యాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం రాంచందర్‌నాయక్‌ను గజమాల, శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమానికి బంజారా సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు కేతావత్ బిక్షానాయక్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ ఇరిగి పెద్దులు, ఎంపీపీ బొల్లం జయమ్మ, మున్సిపాల్ చైర్‌పర్సన్ వెంపటి పార్వతమ్మశంకరయ్య, రాష్ట్ర ఉపాధ్యాక్షుడు బాబురావునాయక్, జటావత్ రవినాయక్, సక్రునాయక్, రమావత్ జవహర్‌నాయక్, రుద్రాద్రి నర్సింహా, ఎమ్ఆర్‌వోలు మంగా, పాండునాయక్, రాంబాబునాయక్, గుంటుక వెంకట్‌రెడ్డి, ప్రసాద్‌నాయక్, మోహన్‌నాయక్, మంగ్తానాయక్, సపావత్ మోతీలాల్, రుక్మానాయక్, శివాజీనాయక్, సైదానాయక్, బాలు, దత్తు, రమేష్‌నాయక్, లాల్‌సింగ్, ప్రవీణ్, గిరిజనులు, బంజారా సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జేఈఈ అడ్వాన్స్‌లో 319 ర్యాంకు



**డిండి, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:** ప్రతాప్ నగర్ గ్రామ పంచాయతీకి చెందిన వాంకుడావత్ పవన్ తండ్రి వాన్కూడావత్ శంకర్ కుమారుడు గత రెండు సంవత్సరాలుగా గుండ్లపల్లి మండలంలో ఆదర్శ పాఠశాలలో తన ఇంటర్మీడియట్ కంప్లీట్ చేయడం జరిగింది. అట్టి ఇంటర్మీడియట్‌లో 980 మార్కులతో టాపర్‌గా నిలవడం జరిగింది. తధానంతరం జేఈఈ అడ్వాన్స్‌లో 319 ర్యాంకుతో సత్తా చాటడం జరిగింది. ఈ విషయం ప్రతాప్ నగర్‌కి గర్వించదగ్గ విషయం అని చెప్పుకోవచ్చు ఇవే మా ఆర్థిక శుభాకాంక్షలు, అభినందనలు అని ప్రతాప్ నగర్ గ్రామ ప్రజలు తెలియజేశారు.

## స్నేహ పూర్వక వాతావరణంలో పండుగలు జరుపుకోవాలి: మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ బిఎల్ఆర్

**-నవయుగ యూత్‌క్లబ్ అధ్వర్యంలో అన్నదానం**



**మిర్యాలగూడ క్రైం, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త**

స్నేహ పూర్వక వాతావరణంలో పండుగలు జరుపుకోవాలని మిర్యాలగూడ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. అదివారం స్థానిక నవయుగ యూత్‌క్లబ్ రఘు మిత్ర బృందంలో అధ్వర్యంలో నిరవ్హిస్తున్న అన్నదాన కార్యక్రమాన్ని వార్డు కౌన్సిలర్ దేశిడి శేఖర్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా బిఎల్ఆర్ మాటాల్డుతూ నగయువయూత్ క్లబ్ వారు గత 12 ఏళ్లుగా గణేష్ ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించడం, రైస్‌మిల్లర్ మట్టపల్లి సహకారంతో ఎంతో అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి, మట్టపల్లి శ్రీనివాస్‌రావు, వార్డు ఇంచార్జి కోడిరెక్క ఇంద్రకుమార్, కౌన్సిలర్ గంధం రామకృష్ణ, జిల్లా కాంగ్రెస్ నాయకులు సారెడ్డి శంకర్‌రెడ్డి, రఘు మిత్రబృందం తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్‌తోనే సంక్షేమ పథకాలు మంత్రి జగదీశ్వర్ రెడ్డి

**నాంపల్లి, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:**



దేశంలోని ఎక్కడలేని విధంగా సంక్షేమ పథకాల అమలు తెలంగాణ ప్రభుత్వం తోనే సాధ్యమవు తుందని విద్యుత్ శాఖ మంత్రి గుంత కండ్ల జగదీశ్వర్ రెడ్డి అన్నారు. ఆదివారం నాంపల్లిమండల పరిధిలోని మలవు రాజు పల్లి గ్రామంలో నూతన గ్రామపంచాయతీ కార్యాలయం, అదనపు తరగతి గదులు, పల్లె ప్రకృతి వనంలను ప్రారంభించి, అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో తెలంగాణ ప్రభుత్వ సంక్షేమ పథకాలైన కల్యాణ లక్ష్మి, షాది ముబారక్, ఆసరా పెన్షన్‌లు, 24 గంటల విద్యుత్, రైతు బీమా, రైతుబంధు లాంటి సంక్షేమ పథకాలతోనే తెలంగాణ ప్రభుత్వం కొనసాగుతుందన్నారు. అటువంటి తెలంగాణను ఆగం చేయాలన్నా కుట్రతోనే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి బిజెపి పార్టీతో చేతులు కలిపి వేల కోట్ల రూపాయలకు కాంట్రాక్టు తెచ్చుకొని మునుగోడు ప్రజలను నట్టింట ముంచారన్నారు. వారి మాటలు నమ్మి బిజెపికి ఓటు వేస్తే మోటార్లకు మీటర్లు పెట్టి, 600 రూపాయల ఆసరా పింఛన్లు కుదించి మరో గుజరాత్‌గా తయారు చేసే అవకాశం ఉందన్నారు. మలవు రాజు పల్లి గాను ఈ రాష్ట్రంలోనే ఆదర్శవంతమైనదని, గ్రామ సర్పంచ్ మునగాల సుధాకర్ రెడ్డి ని ఒక్క రూపాయి కూడా ఖర్చు లేకుండా గెలిపించి ఆదర్శ వంతులైన రాని అన్నారు. ఈ గ్రామానికి సుధాకర్ రెడ్డి అభివృద్ధి పనులను ఎస్సీ కాలనీకి సిసి రోడ్లు, వడ్డ పల్లి రోడ్డు నుండి మల్లేపల్లి వరకు రోడ్డు, అర్హులైన వారికి ఆసరా ఆసరా పెన్షన్ లను వెంటనే మంజూరు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌సి తక్కెల్లపల్లి రవీందర్రావు, మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, ఎంపీపీ ఏడు దిడ్ల శ్వేతా రవీందర్ రెడ్డి, జెడ్ పి టి సి వెలుగోటి వెంకటేశ్వర్ రెడ్డి, రైతుబంధు మండల కన్వీనర్ ఏడు దిడ్డ రవీందర్ రెడ్డి, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గుమ్మడి నరసింహారావు, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కర్నాటి విద్యాసాగర్, జిల్లా నాయకులు పానగంటి వెంకన్న గౌడ్, బండ తిమ్మాపురం ఎంపిటిసి అనే పాక కిరణ్ కుమార్, ఎస్ డబ్ల్యూ లింగోటం ఎంపీటీసీ బెక్కం రమేష్, సుంకిశాల సర్పంచ్ భాషి పాక రాములు, ఎస్ టి సి ఎల్ మండల అధ్యక్షుడు సపవట్ సర్దార్, గౌరి కిరణ్, బుషి పాక నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## యువకుడు కాళ్లు, చేతులు చచ్చుపడి గదికే పరిమితం .దాతలు తమకు సహాయం చేయాలని తల్లిదండ్రులు

**బీబీనగర్, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:**



పెరిగి పెద్దవాడై పెళ్లి ఈడుకో వచ్చినా ఆ యువకుడు నాలుగు గోడల మధ్య గదికే పరిమితమైతే ఆ తల్లిదండ్రుల వేదన వర్ణనాతీతం... పెరిగి పెద్దవాడై ఉన్నత విద్యాభ్యాసం చేసి ప్రయోజకుడు అవుతాడని అనుకున్న కొడుకు ఐదు నెలల వయసులో నరాల బలహీనతతో కాళ్లు చేతులు చచ్చుబడి పడుకున్న చోటు నుంచి కదలలేని దయనీయ స్థితిలో ఉన్నా కన్న కొడుకు ఆరోగ్య పరిస్థితి కళ్ళ ముందే దెబ్బతింటే ఆ తల్లిదండ్రులు నిర్జీవ స్థితిలో ఉన్నారు. కూలి పని చేస్తే గాని పూట గడవని దుస్థితి వారిది. యాదాద్రి బువనగిరి జిల్లా బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామానికి చెందిన ఆకిటి లక్ష్మి శ్రీనివాస్ లకు రెండవ సంతానం పుట్టగానే ముద్దు ముద్దుగా ఉన్న బిడ్డకు మధు అనే పేరు పెట్టుకుని అల్లారుముద్దుగా పెంచుకుంటున్న ఆ తల్లిదండ్రులకు బిడ్డ కు అన్నప్రాసనం చేద్దామను కొని లోపే ఆ దేవుడికి ఆ చిన్నారి బాబుపై కోపం వచ్చిందో ఏమో తెలియదు కానీ మూడు నెలలు దాటగానే కాళ్లు చేతులు చచ్చిపడి పోయాయి. ఎన్నో ఆసుపత్రులు తిరిగిన ప్రయోజనం లేకపోవడంతో ఏమీ చేయలేని ఈ దయనీయ స్థితి నెలకొంది.ఎన్ని ఆసుపత్రిలు తిరిగిన ఎంత డబ్బు ఖర్చు పెట్టినా పరిస్థితి మెరుగుపడకపోవడంతో అప్పుల పాలైన తల్లిదండ్రులకు దిక్కుతోచని స్థితిలో ఉండిపోయారు. ఆ బాలుడు కాస్త పెరిగి పెద్దగా అవుతున్న కొద్ది కష్టాలు పెరుగుతూనే ఉన్నాయి. శరీరం, వయసు పెరిగిన తమ 22 ఏండ్ల కొడుకు మధు లో ఎలాంటి మార్పులు రాకపోవడం వారిని మరింత గా పరిస్థితులు కృంగదీశాయి. అటు అప్పులు ఇటు కష్టాలు పెరిగాయి తప్ప పరిస్థితిలో ఎలాంటి మార్పు రాలేదు. కూలి పని చేసుకుంటే తప్ప ఇల్లు గడవని స్థితిలో ఉన్న ఆ తల్లిదండ్రులకు ఎవరో ఒకరు ఇంటి వద్దనే ఉండి తమ కొడుకు చూసుకోవాల్సి వస్తున్నది. తమ కొడుకు పరిస్థితి పై జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లిన ఎలాంటి ఫలితం లేకపోయింది. కనీసం దివ్యాంగుల కోట కింద పింఛన్ ఇవ్వాలని తండ్రి శ్రీనివాస్ ప్రభుత్వం అధికారులకు విన్నవించుకున్న, మొరపెట్టుకున్న ఫలితం దక్కలేదు. కూలి పనికి వెళ్తే గాని కుటుంబం గడవ లేని స్థితి. ఆకిటి శ్రీనివాస్ లక్ష్మి లకు ఉన్న చిన్న పూరి గుడిసెలోనే కాలం గడుపుతూ కన్న కొడుకుని చూసుకుంటున్నారు. కూలికి వెళ్తే గాని కుటుంబం గడవని వారికి కూలికి వెళ్లే సమయంలో కొడుకు వద్ద ఎవరో ఒకరు ఉండవలసిన పరిస్థితి. పడుకున్న చోటే కదలి లేని స్థితిలో ఉన్న కొడుకు కాలకృత్యాలు చూసుకోవలసిన దుస్థితి. ఆ కుమారుడి మందుల ఖర్చు ఆ తల్లిదండ్రులకు భారమవుతుందనీ ఆవేదన వ్యక్తం చేశారు. దాతలు తమకు సహాయం చేయాలని ఆ తల్లిదండ్రులు వేడుకుంటున్నారు. ప్రభుత్వపరంగా తమను ఆదుకోవాలని వారు వేడుకుంటున్నారు.

## పోలీసుల కుటుంబాలకు అన్ని రకాలుగా అండగా నిలుస్తాంః జిల్లా ఎస్పీ



**హాలియా, ప్రభాతవార్త. సెప్టెంబర్ 11ః** చనిపోయిన పోలీసుల కుటుంబాలకు అన్ని రకాలుగా అండగా ఉంటామని జిల్లా ఎస్పీ రెమా రాజేశ్వరీ అన్నారు. అదివారం హాలియా పోలీస్ స్టేషన్‌లో పని చేస్తూ క్యాన్సర్‌తో బాధపడుతూ గురువారం మృతి చెందిన ఎస్.ఐ. పెద్దఎల్లయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి అయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ చనిపోయిన పోలీసుల కుటుంబాలకు అండగా ఉండి, ప్రభుత్వం ద్వారా వారికి రావాల్సిన అన్ని రకాల లబ్ది సాధ్యమైనంత త్వరగా ఇప్పించేలా కృషి చేస్తామన్నారు.

## మిర్యాలగూడను జిల్లాగా ఏర్పాటు చేయాలని మాజీ సిఎల్‌పి నేత జానారెడ్డికి వినతి

**మిర్యాలగూడ రూరల్, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త**



మిర్యాలగూడను జిల్లాగా ఏరాప్టు చేయాలని మిర్యాలగూడ జిల్లా పోరు సమితి అధ్వర్యంలో అదివారం మాజీ సిఎల్‌పి నేత కుందూరు జానారెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ జిల్లా పోరు సమితి వ్యవస్థాపక చైర్మన్ జిల్లా రవి, కాంగ్రెప్ పార్టీ పట్టణ వరికింగ్ ప్రెసిడెంట్ ఎంఎ సలీం, ఎంజెపిఎస్ కనీవ్నర్ మద్ది శంకుయాదవ్‌లు మాటాల్డుతూ హుజూర్‌నగర్, మిర్యాలగూడ, నాగార్జునసాగర్, దేవరకొండ నియోజకవరాగ్లను కలిపి మిర్యాలగూడను జిల్లాగా ఏరాప్టు చేయాలన్నారు. భౌగోళికంగా మిర్యాలగూడలో రైస్ ఇండస్ట్రీలు అసియా ఖండంలోను రెండవస్థానంలో ఉన్నాయని, గుర్తింపు కలిగిన మిర్యాలగూడ రైల్వే జోన్, ప్రభుత్వ కార్యాలయాలు, అంధ్ర సరిహద్దు ప్రాంతంగా ఉన్న మిర్యాలగూడ జిల్లాకు అన్ని రకాల అర్హతలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎండి యూసుఫ్, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు ఎంఎ అరీఫ్, వాల్యానాయక్, కుర్ర బాలకృష్ణ, బానుచందర్ తదితరులు పాలొగ్న్నారు.

## వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించిన దేవరకొండ ఎమ్మెల్యే టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రవీంద్ర కుమార్

**డిండి, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:**



డిండిలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో వాటర్ ప్లాంట్ ను దేవరకొండ శాసన సభ్యులు,టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సిరందాసు లక్ష్మమ్మకృష్ణయ్య, ఎంపీపీ మాధవరం సునీతజనార్దన్ రావు, రైతు బంధు అధ్యక్షులు రాజినేని వెంకటేశ్వర్ రావు, మార్కెట్ వైస్ చైర్మన్ పేర్వాల జంగా రెడ్డి, చైర్మన్ నాగార్జున్ రెడ్డి, స్థానిక సర్పంచ్ మేకల సాయమ్మకాశన్న,మాల్ రెడ్డి విష్ణువర్దన్ రెడ్డి,గొడుగు వెంకటయ్య,గెలమోని శ్రీను,వెంకటయ్య, కలిమ్,తిరపతయ్య, ఎంపీటీసీలు ఏటి రాధికా కృష్ణా బుషిపాక వెంకటయ్య, మత్స్య సొసైటీ అధ్యక్షులు మేకల కాశన్న, టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు గిరమోని శ్రీను, బల్బుల తిరుపతయ్య, టీఆర్ఎస్వి మండల అధ్యక్షులు గుర్రం సురేష్, రషీద్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్ర వక్రీకరించేందుకే బిజెపి కుట్రలు

### - ప్రజల గొంతక పుస్తకం అవిష్కరణ




**మిర్యాలగూడ రూరల్, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త**

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్ర వక్రీకరించేందుకు బిజెపి ప్రభుత్వం కుట్రలు చేస్తుందని మాజీ ఎంఎల్‌సి, ప్రొఫెసర్ కె.నాగేశ్వర్‌రావు అన్నారు. మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి రాసిన ప్రజల గొంతక పుస్తకాన్ని సిపిఎం కేంద్ర కమిటి సభ్యులు చెరుపల్లి సీతారాములు, ఎంఎల్‌సి అలుగుబెల్లి నరిస్రెడ్డి, ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావుతో కలిసి అదివారం పట్టణంలో అవిష్కరించారు. ఈ సందరభ్ంగా అయన మాటాల్డుతూ సావ్తంత్ర్య ఉద్యమం, తెలంగాణ సాయుధ పోరాటంలో బిజెపి పాత్ర లేనప్వటికీ తామే పోరాటంలో పాలొగ్న్నామంటూ చరిత్రను వక్రీకరిసూత్ ప్రజలను మోసం చేసుత్న్నారని విమర్శించారు. తెలంగాణ సాయుధ పోరాటం రజాకారల్కు వ్యతిరేకంగా జరిగిందని, కమ్యూనిసుట్లు విరోచతమైన పోరాటాలు చేశారని, అ పోరాటంలో ఎంతోమంది ముసీల్ంలు ప్రాణత్యాగాలు చేశారని చెప్పారు. ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు మాటాల్డుతూ తాను 8ఏళ్లుగా ఎమ్మెల్యేగా ఉన్న నియోజకవరగ్ంలో ఇపప్టికి రంగన్ననే ఎమ్మెల్యేగా ప్రజలు భావిసుత్న్నారని చెప్పారు. నమ్మిన సిదాధ్ంతాన్ని వదులుకోకుండా నిరంతరం ప్రజాసేవ కోసం రంగన్న పనిచేసుత్న్నారని, అధిసాట్నం అదేశిసేత్ పొతుత్లో భాగంగా మిర్యాలగూడ నియోజకవరగ్ంలో జూలకంటి రంగారెడ్డిని గెలిపిసాత్మన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ కారోప్రేషన్ చైర్మన్ ఇస్లావత్ రాచందర్‌నాయక్, మాజీ ఎమ్మెల్యే తిపప్న విజయసింహారెడ్డి, మాజీ జడ్‌పి చైర్మన్ సిడి రవికుమార్, ఐదావ్ రాష్ట్ర కార్యదర్శి మలుల్ లక్ష్మి, మానవ హకుక్ల వేదిక నాయకులు సుబాబ్రావు, సిపిఎం జిలాల్ కార్యదర్శి సుధాకర్‌రెడ్డి, టిడిపి రాష్ట్ర నాయకులు బంటు వెంకటేశవ్రుల్, కాంగ్రెస్‌ఫ్లోర్‌లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి, సిపిఎం రాష్ట్ర నాయకులు డబీబ్కార్ మలేల్ష్, సిపిఐ జిలాల్ నాయకులు బంటు వెంకటేశవ్రుల్, మిలల్ర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్, డాక్టర్ రాజు, వసుక్ల మట్టయ్య, నాగయ్య, వేనేపల్లి పాండురంగారావు, సీనియర్ జరన్లిసుట్ వెంకటేశవ్రుల్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లు, భవనాలశాఖ అధికారులపై కేసు నమోదు చేయాలి



**హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 11 ప్రభాతవార్త**
హుజూర్‌నగర్ నియోజకవర్గకేంద్రంలోని రోడ్లు, భవనాలశాఖ కార్యాలయంలో అంబేద్కర్ వి గ్రహాన్ని భద్రపరచవలసింది పోయి నిర్లక్ష్య ంగా కిందపడేసి ఉండటంపై హుజూర్‌నగర్ నియోజక వర్గ ఎంజెఎఫ్ నాయకుడు ఆదివారంపట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం రచించిన బాబాసాహెబ్ అంబేద్కర్ కృషితో ప్రభుత్వ ఉద్యోగాలు పొందిన అధికారులు ఆయనను గుర్తుపెట్టుకోవడంపై తీవ్రంగా మండిపడ్డారు. వెంటనే రోడ్లు, భవనాలశాఖ అధికారులపై కేసులు నమోదు చేసి విచారణ చేయాల్సిందిగా ఎం.జె.ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షుడు ఒగ్గు విశాఖ కోరారు. ఈ కార్య క్రమంలో ఎం.జె.ఎఫ్ ప్రధాన కార్యదర్శి బయ్యారపు రవీందర్, ఆంజనేయులు, మధుసూదన్, నాగేందర్‌లు పాల్గొని ఏఎస్ఐ శ్రీనివాసరెడ్డికి ఫిర్యాదు చేశారు.

## ఇందిరాల వెంకట్‌రామ్ పార్టీకి చేసిన సేవ మరువలేనిది



**హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 11 ప్రభాతవార్త**
దివంగత మాజీ సిపిఐ నాయకుడు ఇందిరాల వెంకటరామ్ మొదటి వర్ధంతి సందర్భంగా హుజూర్‌నగర్‌లో సిపిఐబృందం ఆయన చిత్రపటా నికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించింది. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్న చంద్రశేఖర్ మాటా్లడుతూ చిన్న వయసు నుంచే కుటుంబ నేపథ్యపరంగా సిపిఐ పార్టీ ప్రజాసంఘాలలో చురుకైన పాత్ర పోషిస్తూ విద్యార్థి, యువజన రంగాలతోపాటు వ్యవసాయ కారి ్మకసంఘంలో ఆయావర్గ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల నిత్యం ముందుండి పోరాడేవాడని ఆయన గుర్తు చేసుకున్నారు. రైతా ంగ వ్యతిరేక విధానాలపై రాజీ లేని పోరాటం చేయాలని, దేశంలో లౌకిక శక్తులను బలోపేతం చేయడమే సిపిఐ విధానమని, అందులో భాగంగానే మునుగోడులో టిఆర్ఎస్‌కు మద్దతు నిస్తున్నామని, భవిష్యత్‌లో కూడా తెలం గాణ రా ష్ట్రంలో బిజెపి శక్తుల నుండి దేశాన్ని, రాష్ట్రాన్ని కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో హుజూర్‌నగర్ ఎంపి పి గూడెపు శ్రీనివాస్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కంబాల శ్రీనివాస్, పాలకూరి బాబు, ధూళిపాళ ధనుంజ య నాయుడు, కొప్పోజు సూర్యనారాయణ, ఇందిరాల వెంకటేశ్వర్లు, చిలకరాజు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్‌లో దళితులకు అవకాశం పట్ల హర్షం

**హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 11 ప్రభాతవార్త**



హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని యూత్ కాంగ్రెస్ కమిటిలో దళిత యువకులకు అధిక ప్రాధాన్యం కల్పించడంపట్ల సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మా జీ జడ్‌పిటిసి గల్లా వెంకటేశ్వర్లు, మండల ఐఎన్‌టియుసి అధ్యక్షులు మేళ్లచెరువు ముక్కంటి హర్షం వ్యక్ _ం చేశారు. ఆదివారం పట్టణంలోని ఇందిరా భవన్‌లో జరిగిన సమావేశంలో ఐఎన్‌టియుసి మండ ల అధ్యక్షుడు మేళ్లచెరువు ముక్కంటి ఆధ్వర్యంలో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు కుక్క డపు మహేష్‌గౌడ్, ఇటీవల యూత్ కాంగ్రెస్‌లో నూతనంగా నియమితులైన నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రచా ర కార్యదర్శి కస్తాల రవీంద్ర, నూతన హుజూర్‌నగర్ పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రెడపంగు రాములును శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాట్లాడుతూ బలహీన దళిత వర్గాలకు యూత్ కాంగ్రెస్‌లో అవకాశం కల్పించడం ద్వారా కాంగ్రెస్‌పార్టీ బలోపేతం అవుతుంద న్నారు. యూత్ కాంగ్రెస్ పోరాటాల ద్వారా కాంగ్రెస్ పార్టీకి పునర్ వైభవం తీసుకు రావడానికి కృషి చేయాలన్నా రు. ప్రజా సమస్యలపై పోరాటాలు చేసి కాంగ్రెస్ పార్టీని రానున్న ఎన్నికలలో విజయం దిశగా తీసుకు వెళ్లాలన్నా రు. పనిచేసే వారికే పదవులు ఉంటాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కస్తాల ముత్తయ్య, కస్తాల పెద సైదులు, కస్తాల చినసైదులు, కందుకూరి రాము, మేళ్లచెరువు సురేష్, సోమపంగు వీరబాబు, చెడపంగు బాల శౌరి, జక్కుల శ్రీను, సోమగాని నర్సింహ, రెడపంగు రాజేష్, మంద నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదల ఇంటి స్థలాలకు పట్టాలు ఇవ్వాలి

**మేళ్ళచెరువు సెప్టెంబర్ 11 ప్రభాతవార్త**
స్థానిక ఇందిరమ్మ కాలనీలో ఆదివారం జరిగిన సిపిఎం సమావేశంలో మండల కార్యదర్శి వట్టెపు సైదులు మా ట్లాడుతూ ఇందిరమ్మ కాలనీలో చాలా సంవత్సరాల క్రితం 543 నిరుపేద కుటుంబాలకు ఇంటి స్థలాలు ఇచ్చారని, నేటి వరకు ఇంటిస్థలాల పట్టా సర్టిఫికెట్లు ఇవ్వనందున ఇప్పటికైనా యుద్ధప్రాతిపదికన పట్టాసర్టిఫికెట్లు ఇవ్వా లని ప్రభుత్వాన్ని, రెవిన్యూ అధికారులను డిమాండ్ చేశారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పేద కుటుం బాల పట్ల శ్రద్ధ చూపాలని, న్యాయం చేయాలని కోరారు. ఈ సమావేశంలో స్థానిక నాయకులు ఇందిరమ్మ ఇంటి స్థలాల సర్టిఫికెట్లు రాని నిరుపేద కుటుంబాలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం



**నడిగూడెం సెప్టెంబర్ 11 ప్రభాతవార్త**
స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో ఈనెల 5న ప్రారంభమైన స్వచ్ఛ గురుకుల కార్యక్రమం ఆదివారం ముగిసింది. ఈ సందర్భంగా డా.బిఆర్.అంబేద్కర్, ఎస్ఆర్.శంకరం చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా పరిషత్ సాంఘిక సంక్షేమ స్థాయి సంఘాల చైర్‌పర్సన్, నడిగూ డెం జడ్‌పిటిసి బాణాలకవిత నాగరాజు, సర్పం చ్ గడ్డం నాగలక్ష్మి మల్లేష్‌యాదవ్ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యపడుతుందన్నారు. స్వచ్ఛ గురుకుల్ కార్యక్రమంలో అందరు భాగస్వాములై విజయవంతం చేశారన్నారు. గురుకుల పాఠశాలల ఏర్పాటుకు ప్రభుత్వం తగిన ప్రాధాన్యత ఇస్తుందన్నారు. గురుకులాల్లో చదువుకున్న విద్యార్థులు ఉన్నత లక్షా ్యలతో ముందుకు సాగుతున్నారన్నారు. తరగతి గదిలోనే విద్యార్థి భవిష్యత్ రూపుదిద్దుకుంటుందన్నారు. గురుకుల పాఠశాలలో విద్యార్థులు మంచి ఫలితాలు సాధిస్తున్నారన్నారు. నడిగూడెం ఉప సర్పంచ్ నసీమా రూ.1000 విలువ చేసే సోలార్ బల్బులు పాఠశాలకు విరాళంగా అందజేశారు. స్వచ్ఛ గురుకుల్ సందర్భంగా విద్యార్థులకు పలు పోటీలు నిర్వహించగా గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్ర మంలో ప్రిన్సిపాల్ ఎ.వెంకటేశ్వర్లు, సింగిల్ విండో చైర్మన్ పుట్ట రమేష్, ఉపసర్పంచ్ నసీమా, వైస్ ప్రిన్సిపాల్ రవికృష్ణ, రేణుక, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శోభాయమానంగా గణేష్ నిమజ్జనం

**నడిగూడెం సెప్టెంబర్ 11 ప్రభాతవార్త**
మండలకేంద్రమైన నడిగూడెం, చుట్టుపక్క ల గ్రామాలలో ఆదివారం శోభాయమానంగా గణేష్ నిమజ్జనం జరిగింది. వినాయక విగ్రహాలను ట్రాక్టర్లపై ఏర్పాటు చేసి గ్రామ వీధుల గుండా ఊరేగింపు చేశారు. గణపతి బప్పామోరియ అంటూ నినాదాలు చేస్తూ ప్రదర్శన చేపట్టారు. నవరాత్రులను అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించిన అనంతరం నిమజ్జన కార్యక్రమం చేపట్టారు. నడిగూడెం, రామాపురం, తెల్లబెల్లి, రత్నవరం, సిరిపురం, వల్లాపురం తదితర గ్రామాలలో గణేష్ శోభాయాత్ర అత్యంత వైభవంగా కొనసాగింది. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేపట్టి సాగర్ ఎడమకాలువలో వినాయక విగ్రహాలను నిమజ్జనం చేశారు.



## కల్లుగీత కార్పోరేషన్‌కు రూ.5 వేల కోట్లు కేటాయించాలి

**నడిగూడెం సెప్టెంబర్ 11 ప్రభాతవార్త**
రాష్ట్రంలో కల్లుగీత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న 5లక్షల కుటుంబాల ఉపాధికై ప్రభుత్వం కల్లుగీత కార్పోరేషన్‌కు రూ.5వేల కోట్ల బడ్జెట్‌ను కేటాయించాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు అన్నా రు. ఆదివారం స్థానికంగా నిర్వహిం చిన కల్లుగీత కార్మిక సంఘ మహాసభలో ఆయన మాట్లాడారు. నడిగూడెం ఎంపిటిసి గుండు శ్రీనివాస్ అధ్యక్షతన సమావేశం జరిగింది. కల్లుగీత కార్మికులకు ఉపాధికల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందని వెంకటేశ్వర్లు అన్నారు. గీతన్నబంధు ఇవ్వాలని కోరారు. మద్యనిషేధాన్ని అమలు చేయాలని, కల్లుగీత వృత్తిని పరిరక్షించా లన్నారు. ప్రతి కల్లుగీత సొసైటీకి 5 ఎకరాల భూమి ఇవ్వాల న్నారు. గీతన్నబంధు కింద కల్లుగీత వృత్తిదారులకు ఎక్స్ గ్రేషియా రూ.10 లక్షలకు పెంచాలనా న్నరు. అర్హులైన కల్లుగీత కార్మికులందరికీ గుర్తింపుకార్డులు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్‌లు పుట్ట రమేష్, గోసుల రాజేష్, బెల్లంకొండ సత ్యనారాయణ, భిక్షపతి, వెంకన్న, కిశోర్, పాల్గొన్నారు.

## వినాయకుని వద్ద పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ



**హాలియా, ప్రభాతవార్త. సెప్టెంబర్ 11ః**
హాలియా మున్సిపాలిటీ 3వ వార్డులో సీకే యూత్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ ఉత్సవాల్లో భాగంగా ఆదివారం జిల్లా ఎమ్మె ల్సీ ఎంసీ కోటిరెడ్డి పాల్గొన్నారు. ఈసం దర్భంగా గణేష్‌ని వద్ద అయన ప్రత్యేక పూజాకార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులు ఎంసీ కోటిరెడ్డిని శాలువాలు, పూలమా లలతో ఘనంగా సన్మానించి స్వామివారి ప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ అన్నెపాక శ్రీనివాస్, ఎంపీపీ ముఖ్య సలహాదారుడు పురుషోత్తం, మున్సిపాల్ ఫ్లోర్ లీడర్ వర్ర వెంకట్‌రెడ్డి, ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే భగత్‌కు వినతి పత్రం అందజేత



**హాలియా, ప్రభాతవార్త. సెప్టెంబర్ 11ః**
కానిస్టేబుల్ నియామకాల్లో రూల్ అఫ్ రిజర్వే షన్ నిబంధన పాటించకుండా పోలీస్ రిక్రూట్మె ంట్ బోర్డు తీసుకున్న నిర్ణయం వల్ల నష్టపోతు న్న ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులకు న్యాయం చేయాలని నాగార్జునసాగర్ నియోజక వర్గ ఎమ్‌అర్‌పీఎస్ అధ్వర్యంలో అదివారం ఎమ్మెల్యే భగత్‌కు వినతి పత్రం అందజేశారు. ఓసీలకు కట్ అఫ్ మార్కులు 20 తగ్గించిన ట్టుగానే ఎస్సీ, ఎస్టీ, బీసీలకు తగ్గించాలని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి వెంటనే సబ్ నోటిఫకేషన్ ద్వారా అభ్యర్థులకు న్యాయం జరిగే లా చూడాలని వినతి పత్రంలో కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో ఎస్ఎఫ్ఎఫ్ జిల్లా ఇన్‌చార్జ్ అడెపు నాగార్జున, నియోజకవర్గ ఇన్‌చార్జ్ మడుపు శ్రీను, బొజ్జచిన్న, ముదిగొండ వెంకటేశ్వర్లు, యడవల్లి శ్రీనివాస్, ఏర్పుల వెంకటయ్య, చింతలచెర్వు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## మిరపనాట్లపై రైతులకు అవగాహన

**హాలియా, ప్రభాతవార్త. సెప్టెంబర్ 11ః**



అనుముల మండలంలోని మారేపల్లి గ్రామంలో అదివారం మిరపనారు ప్రధాన పొలంలో నాటే పద్ధతిపై కెవీకె కంపాసాగర్‌కు చెందిన రావేఫ్ విద్యార్థులు రైతులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా విద్యార్థులు రైతులు మిరపనారు నాటే ముందు రసాయన ద్రావణంలో వేర్లను ముంచి నాటడం వల్ల మిరప మొక్కలను వేరుతెగుళ్లు, వేరు పురుగు వంటి నేల సంక్రమి త చీడపీడల నుండి రక్షించవచ్చని రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కెవీకె కంపసాగర్‌కి చెందిన రావేఫ్ విద్యార్థులు నెల్లికొండ భరద్వాజ్, పాశం కిరణ్‌రెడ్డి, గార్లపాటి మధు, ఎమ్‌డీ మాజిద్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రైతాంగ సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులు

**.సాయుధ పోరాట చరిత్రను పాఠ్య పుస్తకాలలో చేర్చాలి**

**.చరిత్రను వక్రీకరిస్తున్న బీజేపీ రజాకార్ల దాష్టికానికి బలైన వందల మంది యోధులు**

**.సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం**

**చిట్యాల రూరల్, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:**




నిజాం, నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడి ప్రజలకు విముక్తి కలిగించిన చరిత్ర కమ్యూనిస్టులదేనని, ఈ పోరాటంలో అమరులైన కమ్యూనిస్టుల త్యాగాలు మరువలేనివని సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలలో భాగంగా చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలోని మృతవీరుల స్మారక స్థూపానికి ఆదివారం పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి లొడంగి శ్రవణ్ కుమార్, పార్టీ శ్రేణులతో కలిసి ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో వారు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటానికి ఎంతో ఘన చరిత్ర ఉందని, అపోరాటంతో సంబంధంలేని బిజెపి నాడు భూస్వామి, జమీందార్, జాగీర్దారులకు తొత్తులుగా మారి నేడు హిందూ, ముస్లింల పోరాటంగా వర్ణిస్తూ చరిత్రను వక్రీకరిస్తున్నారని ఆరోపించారు. తెలంగాణలో బిజెపి అధికారంలోకి రావడానికి అనేక కుట్రలు పన్నుతుందని పేర్కొన్నారు. దేశంలో మత విద్వేషాలను రెచ్చగొట్టి, మతాల మధ్య చిచ్చు పెడుతున్నారన్నారు. సాయుధ పోరాటంలో కమ్యూనిస్టులను అణిచివేయడానికి నిజాంకు రక్షణ కల్పించడానికి పటేల్ సైన్యం వచ్చిందని గుర్తుచేశారు. తెలంగాణ ఉద్యమంలో సాయుధ రైతాంగ పోరాట అమరవీరులను స్మరించిన కేసీఆర్ టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తే సెప్టెంబర్ 17ను అధికారికంగా నిర్వహిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి నేడు జాతీయ సమైక్యత వజ్రోత్సవాలు నిర్వహిస్తామన్నారని తెలిపారు. సీఎం కేసీఆర్ చరిత్రను పాఠ్యపుస్తకాలు చేర్చాలని డిమాండ్ చేశారు. నల్లగొండ జిల్లాలోని గుండ్రాంపల్లి సాయుధ పోరాటాల ఖిల్లా అని, ఆగ్రామనికి ఎంతో ఘనమైన చరిత్ర ఉందని కీర్తించారు.తెలంగాణ సాయుధ పోరాటం భూమి ఎజెండాగా ప్రపంచ ప్రజలను ఆకర్షించిందన్నారు. ఈ పోరాటంలో రజాకార్లు సయ్యద్ మగ్బూల్ గుండ్రాంపల్లిలో వందల మంది యోధులను హతమార్చి మసీదు వద్ద ఉన్న పాత బావిలో వేశారని, వారి గుర్తుగా నిర్మించుకున్న స్థూపమే ఈ అమరవీరుల స్థూపమని గుర్తు చేశారు. గుండ్రంపల్లి చరిత్రను భావితరాలకు తెలపాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. అమరుల త్యాగాల స్ఫూర్తితో మరిన్ని ప్రజా ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బొల్గూరి నర్సింహ, గురిజ రామచంద్రం, వెంకటేశ్వర్లు, సురిగి చలపతి, గీత పనివారల సంఘం జిల్లా అధ్యక్షుడు బొడిగె సైదులు గౌడ్, మండల కార్యదర్శి ఎండీ అక్బర్, సహాయకార్యదర్శి జిల్లా సత్యం, ఏఐఎస్ఎఫ్ మాజీ జిల్లా కార్యదర్శి జిల్లా యాదయ్య, మునుగోడు, నార్కట్ పల్లి మండల కార్యదర్శులు చాపల శ్రీను, పెండ్యాల శంకర్, నాయకులు జిల్లా లక్ష్మయ్య, దుబ్బ విఘ్నేశ్వర్, సీమ అంజయ్య, బొబ్బల శంకర్ రెడ్డి, షేక్ షరీఫ్, గోపగోని శేఖర్, బొడిగె బక్కశెట్టి, లింగస్వామి, సర్గాల అశోక్, సీమ వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత

**చిట్యాల రూరల్, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:**



చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామానికి చెందిన గుండెబోయిన అశోక్ - లక్ష్మి దంపతుల కుమారుడు కార్తీక్ పై గత కొన్ని నెలల క్రితం ప్రమాదవశాత్తు వేడిపాలు ఒంటిపై పడడంతో శరీరం కొంతమేర కాలింది. చికిత్సకు లక్షల్లో ఖర్చవుతుందని వైద్యులు తెలిపారు. తల్లిదండ్రులు దినసరి కూలీలు నిరుపేద కుటుంబానికి చెందినవారు కావడంతో వైద్యం చేయించలేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నామని, దాతలు సహాయం చేయాలని కోరారు. ఈ మేరకు పలువురు దాతలు స్పందించి నగదు సహాయం చేసినా కూడా చికిత్సకు సరిపోలేదు. మునుగోడు నియోజకవర్గ టిఆర్ఎస్వీ కార్యదర్శి ముటుకుల్లోజు రాఘవ విషయాన్ని తెలుసుకొని టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, పురపాలక, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ కు ట్విట్టర్ ద్వారా సమాచారం తెలిపారు. వెంటనే స్పందించిన కేటీఆర్ బాలునికి సకాలంలో వైద్యం అందించడానికి కృషి చేశారు. ప్రస్తుతం ఆబాలుడు పూర్తిగా కోలుకున్నాడు. ముఖ్యమంత్రి సహాయనిధికి బాలుని కుటుంబ సభ్యులు దరఖాస్తు చేసుకోగా మంత్రి చొరవతో లక్ష రూపాయలు చెక్కు మంజూరయ్యింది. ఈ చెక్కును బాలుని కుటుంబ సభ్యులకు ఆదివారం పోస్టు ద్వారా అందజేశారు. బాలుని వైద్యానికి సహకరించిన మంత్రి కేటీఆర్, దాతలకు బంధువులు, కుటుంబ సభ్యులు, గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.

## కవితాగానానికి విజయ్ కుమార్‌కు పురస్కారం

**చిట్యాల రూరల్, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:**





తెలుగు భాషా చైతన్య సమితి, శ్రీ త్యాగరాయ గానసభ, తెలంగాణ రచయితల సంఘం, అక్షర కౌముది సేవా సంస్థ, లక్ష్య సాధన ఫౌండేషన్, పాలడుగు నాగయ్య కళాపీఠం సంయుక్త ఆధ్వర్యంలో ప్రజాకవి, పద్మవిభూషణ్ కాళోజీ నారాయణరావు జయంతి సభ, కాళోజీ విశిష్ట పురస్కారాల ప్రధానో త్సవం సందర్భంగా హైదరాబాద్ జిల్లా చిక్కడపల్లిలోని త్యాగరాయ గానసభలో శనివారం రాత్రి కవి సమ్మేళనం నిర్వహించారు. ఈ కవి సమ్మేళనంలో చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామాని కి చెందిన జర్నలిస్టు, ఉపాధ్యాయులు బొడిగె విజయ్ కుమార్ పాల్గొని కవితాగానం చేశారు. ఈమేరకు ఉత్తమ ప్రతిభ కనబర్చిన విజయ్ కుమార్ ను బీసీ కమీషన్ చైర్మన్ డా. వకుళాభరణం కృష్ణమోహన్ రావు, తెలుగు అధికార భాషా సంఘం అధ్యక్షురాలు మంత్రి శ్రీదేవి శాలువాతో ఘనంగా సత్కరించి, పురస్కారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాసకులు దైవజ్ఞ శర్మలు, సాహితీవేత్త, విమర్శకులు ఘంటా మనోహర్ రెడ్డి, తెలంగాణ రచయితల సంఘం అధ్యక్షులు డా. నాళేశ్వరం శంకరం, తెలుగు కవితా వైభవం అధ్యక్షులు మేక రవీంద్ర, ప్రముఖ కవి, విమర్శకులు రామకృష్ణ చంద్రమౌళి, నిర్వాహ కులు పి. బడేసాబ్, తులసి వెంకటరమణాచార్యులు, డా. రాధా కుసుమ, కవులు పాల్గొన్నారు.

## గణనాథునికి ఘనమైన పూజలు

**.మళ్ళొచ్చే యేడు మళ్లీరా గణపయ్య**

**.విఘ్నాలు బాపే వినాయకుడికి ఘనంగా వీడ్కోలు**

**కోదాడరూరల్, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:**




మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో నవరాత్రులను పూర్తి చేసుకుని నిమజ్జనానికి శోభాయాత్రగా బయలుదేరుతున్న గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎంపీపీ చింతా కవిత రాదారెడ్డి. ఈ సందర్భంగా ఎంపీపీ చింతా కవిత రాదారెడ్డి మాట్లాడుతూ గణేష్ నవరాత్రులను ప్రజలంతా ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహించుకున్నారని విఘ్నాలను తొలగించే వినాయకుడి ఆశీస్సులతో విఘ్నాలు తొలగిపోయి ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఎంతో అంగరంగవైభవంగా పూజలందుకున్న వినాయకుడా మళ్ళొచ్చే యేడు తిరిగిరా గణపయ్య అంటూ ప్రార్థిస్తూ నిమజ్జన సమయంలో జాగ్రత్తగా ఉండాలని ఎంత భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించామో అంతే భక్తి శ్రద్ధలతో నిమజ్జన కార్యక్రమం నిర్వహించుకుని గణనాథునికి వీడ్కోలు పలకాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్యాక్స్ డైరెక్టర్ శ్రీనివాసరెడ్డి, రఫీ, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో ఆదుకున్న వనపర్తి సేవా దళం

**ట్రస్ట్ చైర్మన్ వనపర్తి లక్ష్మీనారాయణ**



**కోదాడటౌన్, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:**
కోదాడ పురపాలక సంఘం పరిధిలో గల సాలార్జంగ్ పేటకి చెందిన షేక్ జానిమియ వృతిరీత్యా రైస్ మిల్‌లో హమాలిగా పనిచే స్తూ, కొంత కాలం కిందట ప్రమాదవశాత్తు చెట్టు మీద నుండి పడి తన రెండు కాళ్ళకు ఆపరేషన్ చేయించుకోవడం జరిగింది. దీనివలన పనికి వేళ్ళ లేక పోవడంతో, ఆర్థిక పరంగా బాగా ఇబ్బంది పడుతున్నారు అన్న విషయం తెల్సుకున్న వనపర్తి సేవా దళం ట్రస్ట్ చైర్మన్, శ్రీ వనపర్తి లక్ష్మీనారాయణ వారి సభ్యులతో చర్చించి వారికి ఆర్థిక సహాయం చెయ్యడం జరిగినది. ఈ కార్యక్రమం లో వీరితో పాటు వనపర్తి సేవా దళం ట్రస్ట్ సభ్యులు షేక్ మధార్ సాహెబ్, గ్రామ సభ్యులు రహీమ్, అసిఫ్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు సేవా భావాన్ని కలిగి ఉండాలి: ఎంపీపీ సుధాకర్ గౌడ్

**బీబీనగర్, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:**
విద్యార్థులు విద్యాభ్యాసం చేసే నుండి సేవా భావాన్ని పెంపొందించుకోవాలని ఎంపీపీ యర్కల సుధాకర్ గౌడ్ పేర్కొన్నారు. మండలంలోని లక్ష్మీదేవి గూడెం పరిధిలో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల ఆర్మీ డిగ్రీ కళాశాలలో గత వారం రోజులుగా నిర్వహిస్తున్న స్వచ్ఛ గురుకులం ముగింపు కార్యక్రమంలో భాగంగా ఆదివారం విజేతలకు బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీపీ సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ భవిష్యత్తులో విద్యార్థులు తమ గ్రామాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహించి మంచి గుర్తింపును పొందాలని సూచించారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. విద్యార్థుల వ్యవస్థీకృత జీవన విధానాన్ని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కే. స్పందన, ఎంపీటీసీ గుంటిమీది అండాలు అశోక్, పడమటి సోమవారం సర్పంచ్ గణేష్ యాదవ్, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలి




**తుంగతుర్తి, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:**
కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ఆర్థిక కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధా న కార్యదర్శి మేకల శ్రీనివాస్ రావు అ న్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏఐటీయూసీ నియోజకవర్గ సమావేశం లో పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో నరే ంద్ర మోడీ అవలంబిస్తున్న ఆర్థిక సరళీ కృత విధానాల వలన ప్రజలు కార్మికులు రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం బడా పెట్టుబడిదారుల లాభంచేకూర్చే విధంగా విధానాలు ఉన్నాయని ఆయన అన్నారు. కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటాలను ఉధృతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ ప్రభుత్వ వాటాలు తగ్గిస్తూ ప్రైవేటీకరణ వైపు మొగ్గు చూపుతున్నట్లు ఉంటే కేంద్ర ప్రభుత్వ ఆర్థిక విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు, కర్షకులు, వ్యవసాయ కార్మికులు ప్రజలు అందరూ నరేంద్ర మోడీ లాంటి మతోన్మాద ప్రధానిని ఇంటికి పంపించే వరకు దేశ ప్రజలందరూ ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. ఏఐటియుసి బలోపేతం కోసం కృషి చేయాలన్నారు. అన్ని వర్గాల కార్మికుల కోసం పోరాటాలు నిర్వహిస్తున్న ఏకైక సంఘం ఏఐటియుసి అని అన్నారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్షులు బి. శ్యాంసుందర్ జిల్లా ఆఫీస్ బేరర్స్ షేక్ లతీఫ్, జి.వి రాజు ఏఐటియుసి నియోజక వర్గ గౌరవ అధ్యక్షులు న్యాయవాది గుగులోతు రాజారామ్ నియోజక వర్గ ప్రధాన కార్యద ర్శి కోట రామస్వామి ఏ ఐ టి యు సి నియోజక వర్గ నాయకులు పాల్వాయి పున్నయ్య, హుస్సేన్, జి.నరేష్, నరేష్ ఎం. లక్ష్మయ్య, అవిలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ ఎన్నిక



**నాగారం, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:** మండల పరిధిలోని లక్ష్మాపురం గ్రామంలో నాగారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తోడుసు లింగయ్య ఆధ్వర్యంలో ఆదివారం గ్రామ కాంగ్రెస్ పార్టీ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా ఉపేందర్, ఉపాధ్యక్షులుగా చిప్పలపల్లి లింగయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా చాగంటి మల్లయ్య, ప్రధాన కార్యదర్శిగా వెంకన్న, కోశాధికారిగా మల్లెపాక సైదులు,సోషల్ మీడియా ఇన్చార్జిగా చాగంటి రాజు,గౌరవ అధ్యక్షులుగా రాములు లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు తోడుసు లింగయ్య మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి ప్రతి కార్యకర్త ఒక సైనికుడి ల పని చేయాలని అన్నారు.

## కామ్రేడ్ దుబ్బాక సంజీవ రెడ్డి ఆశయాలకే పోరాడుదాం

**సూర్యాపేట, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:**



కామ్రేడ్ దుబ్బాక సంజీవరెడ్డి సిపిఐ ప్రతిఘటన పోరాటంలో ప్రయాణం చేసిన పోరాట యోధుడు అని సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మాందారి డేవిడ్ కుమార్ అన్నారు. కామ్రేడ్ దుబ్బాక సంజీవ రెడ్డి 24 వ వర్ధంతి సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ చంద్ర పుల్లా రెడ్డి విజ్ఞాన కేంద్రంలో న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో తన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ పోరాటయోధుడు ,ఉమ్మడి నల్లగొండ జిల్లా తుంగతుర్తి మండలం పసునూర్ గ్రామములో ఉన్నత కుటుంబంలో పుట్టి,ఉన్నత చదువులు చదివి పస్తాల గ్రామ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడుగా పనిచేస్తున్న క్రమములో తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తితో ,కమ్యూనిస్టు పార్టీకి అంకితమై ఉద్యోగానికి రాజీనామా చేసి, పూర్తికాలం కార్యకర్తగా గ్రామ గ్రామాన తిరుగుతూ వెట్టిచాకిరి వ్యతిరేకంగా, కూలిరేట్ల పెరుగుదల కొరకు, దున్నేవానికే భూమి కావాలని పోరాడాడు, సిపిఐ, సీపీఐ రివిజనిస్టు, నాయరివిజనిస్ట్ లను వ్యతిరేకించి, కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి నిర్మించిన గోదావరిలోయ ప్రతిఘటన పోరాటాన్ని ఎంచుకొని రాష్ట్ర నాయకునిగా, ఉమ్మడి నల్గొండ జిల్లా కార్యదర్శిగా ,కృష్ణ,ప్రకాశం,జిల్లాల బాధ్యులుగా పనిచేస్తూ, ప్రతిఘటన పోరాటాన్ని మైదాన ప్రాంతంలో విస్తృతపరుస్తున్న సందర్భంలో 11-9-1998న సూర్యాపేట జనగామ క్రాసురోడ్డు దగ్గర పోలీసులు పట్టుకొని చిత్రహింసలకుగురిచేసి కాల్చి చంపారు. కామ్రేడ్ సంజీవరెడ్డి ఆశయాలను ముందు, ముందుకు తీసుకుపోవాల్సిన అవసరం ఎంతయినా ఉంది అని అన్నారు.

## సేంద్రియ ఎరువుల వాడకంపై అవగాహన

**పెన్ పహాడ్, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని పెన్‌పహాడ్ గ్రామంలో గడ్డిపల్లి కెవికె సౌజన్యంతో గ్రామీణ కృషి అనుభవ్‌లో భాగంగా సికింద్రాబాద్ లయోలా అగ్రికల్చర్ డిగ్రీ, పీజీ విద్యార్థులు ఆదివారం రైతులకు సేంద్రియ ఎరువుల వాడకంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రసాయనిక ఎరువుల వాడకం వల్ల పంట దిగుబడి రాక పోగా ఖర్చు అధికంగా ఉంటుందని సేంద్రీయ ఎరువుల వాడకంతో రైతులు పంటలు అధిక దిగుబడి సాధించవచ్చన్నారు. జీవామృతం వాడకాన్ని, తయారీ విధానాన్ని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యులు షేక్ రఫీ, రైతులు సయ్యద్, ప్రభాకర్, లింగయ్య, రాములు,అగ్రికల్చర్ విద్యార్థులు పాల్గొన్నారు.

## వైభవంగా స్త్రీల ఆదివారం వేడుకలు

**నాగారం, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:**



నాగారం మండల పరిధిలోని ఫణిగిరి గ్రూప్ చర్చ్ కౌన్సిల్లోని సిఎస్ఐ చర్చి లో ఆదివారం జ్యోతిని వెలిగించి భక్తిశ్రద్ధలతో వైభవంగా స్త్రీల ఆదివారం వేడుకలు జరుపు కున్నారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరిం చుకొని స్థానిక చర్చి పాస్టర్ రత్నాకర్, సంఘనీ సభ్యురాలు ముదిగొండ కలమ్మ మాట్లాడుతూ ఈ ఆదివారాన్ని సంవత్స రంలో ఒకసారి స్త్రీల ఆదివారంగా దక్షిణ ఇండియా సంఘం సభ్యులు వేడుకలుగా, పండుగ లాగా చర్చి సభ్యులు జరుపుకుంటారని వారు అన్నారు. సమాజంలో స్త్రీ భార్యగా, తల్లిగా, మహోన్నతమైన వ్యక్తిగా ప్రతి ఒక్కరూ భావించాలని వారు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో కర్నే ధనమ్మ,గోరంట్ల జయమ్మ, పెరమళ్ళ మరియమ్మ,యాట వసంత, చిలుకూరి శ్రీలత, చిలుకూరి లావణ్య,సంగెం యాదమ్మ, దామెర పరిమళ, ఏరు గీత, సంగిశెట్టి ఉపేంద్ర, భాష మల్ల స్వరూప, కర్నేమాణిక్యం,ముదిగొండ లాజరు, అనిల్,చిలుకూరి వెంకన్న,రెబల్, గోరింట లక్ష్మయ్య, నీరుడు స్వామి దాస్ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీల అభ్యున్నతికి పెద్దపీట

**ఆలేరుటౌన్, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:**



ముస్లింల మైనార్టీల అభ్యున్నతికి టిఆర్ఎస్ సర్కార్ పెద్దపీట చేస్తుందాని డీసీసీబీ చైర్మన్ టెస్కాబ్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం న ఆలేరు మున్సిపల్ పట్టణం మైనారిటీ యూత్ అధ్యక్షుడు షాబూ అధ్వర్యంలో మైనార్టీ యువజన విభాగం నాయకులు యాదగిరిగుట్ట తన నివాసం డిసిసిబి చైర్మన్ కలిశారు. అనంతరం వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ. పేద దిగువ మధ్యతరగతి ప్రజలకు పింఛన్లు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వాన్ని, సీఎం కేసీఆర్ విన్నూత పథకాలు ప్రవేశపెట్టి దేశంలోనే 29 రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. మైనారిటీ ల నూతన బిల్డింగ్ నిర్మాణం కోసం హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండీ ఫయాజ్, ఎండీ జమాల్, ఎండీ అష, మహమ్మద్, షీరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

## మెగా జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలి: ధనుంజయ

**మిర్యాలగూడ క్రైం, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త**

ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ఈనెల 19న ఉదయం 9-30గంటలకు అరు కంపెనీ సంస్థలకు సంబంధించిన జాబ్‌మేళాను సాధ్నిక విజేత డిగ్రీ, పిజి కళాశాలలో నిర్వహిస్తున్న అ కళాశాల ప్రిన్సిపల్ తెడ్ల ధనుంజయ తెలిపారు. ఆదివారం అయన మాటాల్లడుతూ మెగా జాబ్‌మేళాను నిరుద్యోగులు సకాలంలో హాజరై సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## నైజాం విముక్త స్వాతంత్ర అమృతోత్సవాలు

**భువనగిరి, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త :**



నైజాం విముక్తి స్వాతంత్ర అమృతోత్సవాల్లో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఉత్సవ కమిటి మరియు సంవత్సరం పాటు సెప్టెంబర్ 17, 2022 నుండి సెప్టెంబర్ 17, 2023 వరకు జరగబోయే కార్యక్రమం నిర్వహించారు. నైజాం విముక్త స్వాతంత్ర అమృతోత్సవాల ఉత్సవ కమిటి రాష్ట్ర కన్వీనర్ శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ మన దేశానికి 15 ఆగస్టు 1947లో స్వాతంత్రం వచ్చిందని కానీ తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్రలోని కొన్ని జిల్లాలకు 17 సెప్టెంబర్ 1948లో వచ్చిందని 13 నెలల పాటు నైజాం ప్రభుత్వం చేతుల్లో ఉండి దేశానికి స్వాతంత్ర వచ్చినా హిందువులపై అనేక రకాల దాడులు చేయడం, మతం మార్చడం, స్త్రీలపై హత్యాచారాలు, హత్యలు చేయడం, బట్టలు విప్పి నగ్నంగా మహిళలతో బతుకమ్మ ఆడించడం అనేక పైశాచికత్వం మనపై ప్రదర్శించారని పుట్టినా పన్ను, చచ్చినా పన్ను వేయడం ఏ కార్యం చేసినా పన్నుల రూపేనా వసూళ్లు చేసేవారని అప్పటి దేశ హోం మినిస్టర్ సర్దార్ వల్లాబాయి పటేల్ చొరవ తీసుకుని ఆపరేషన్ పోలో సైనిక చర్యతో మా ప్రాంతానికి విముక్తి లభించిందన్నారు. ఈ కార్యక్రమంలో దోమకొండ సత్యనారాయణ, సుదగాని అంజనేయులు, వడబోజు సతీష్, గూడూరు నారాయణరెడ్డి, గుండ్ల నాగరాజు, జిల్లా కన్వీనర్ బేతి కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

**కమిటి ఎన్నిక...**

నిజాం విముక్త స్వాతంత్ర అమృతోత్సవ ఉత్సవ కమిటి గౌరవ అధ్యక్షులుగా కొమ్మిడి నర్సింహారెడ్డి, అధ్యక్షులుగా బొట్టు కృష్ణ, ఉపాధ్యక్షులుగా ఆరుట్ల సుశీలాదేవి, పడాల చంద్రం, కుడిమామిడి సుభాష్‌రెడ్డి, కందుల శంకర్, ఉట్కూరి దామోదర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శిగా రచ్చ సురేష్, కార్యదర్శిగా కంపాటి యాదగిరి, జగన్‌మోహన్‌చారిలు, శశి పంతులు, మీరాబాయి, కోశాధికారిగా బొక్క మాధవరెడ్డి, సభ్యులుగా కొత్త లక్ష్మినారాయణ, వడ్లకొండ ఉపెంద్రాచారి, చీరబోయిన చంద్రశేఖర్, మారోజు విష్ణుమూర్తి, కట న్నం తుకారాం, కరకాల నర్సయ్య, వంచ ఉపేందర్‌రెడ్డి, జగన్‌మోహన్ చారీలు, బాలెం ప్రకాష్, కందాల బాల్‌రెడ్డి తదితరులను ఎన్నుకున్నారు.

## తీన్మార్ మల్లన్న టీం సభ్యులపై దాడిపై ఖండన

**భువనగిరి, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త :**

తెలంగాణ ఉద్యమకారుడు, జర్నలిస్టు తీన్మార్ మల్లన్న టీంపై జరిగిన దాడిని ఐఎన్‌టియుసి పట్టణ అధ్యక్షులు నరేష్ తీవ్రంగా ఖండించారు. ఎనిమిదేళ్ళ నుండి రాష్ట్రంలో అనేక అరాచకాలను నిరంతరం ప్రజలకు వివరిస్తున్న మరియు ఆపదలో ప్రతీ నిరుపేదకు పెద్దన్నలాగ విరాళాలతో సహాయం చేస్తున్న మల్లన్న టీంపై మంత్రి అనుచరులు దాడి చేయడం బాధాకరమన్నారు. వెంటనే దుండగులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని అన్నారు.

## పివి శ్యాంసుందర్ ఆర్ధిక సహాయం

**భువనగిరి, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త :**

మండలంలోని పెంచికల్ పహడ్ బూత్ అధ్యక్షులు గోపె స్వామి నానమ్మ చనిపోగా ఆదివారం బిజెపి జిల్లా అధ్యక్షులు సుర్వి శ్యాంసుందర్‌రావు కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్ధిక సహాయాన్ని మండల పార్టీ అధ్యక్షులు నల్లమాస శేఖర్‌గౌడ్ చేతులమీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో దళితమోర్చ అధ్యక్షులు సిలివేరు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల పహారాలో వీఅర్ఎ అంత్యక్రియలు.. పలువురి నాయకుల సంతాపం

**మిర్యాలగూడ క్రైం, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త**



అర్థిక ఇబ్బందులతో అత్మహత్యకు పాలపడిన వీఅర్ఎ కంచర్ల వెంకటేశ్వర్లు అంత్యక్రియలు అదివారం పోలీసు పహారాలో జరిగాయి. అత్మహత్యకు పాలపడిన వెంకటేశ్వర్లు మృతదేహాన్ని పరామర్శించడానికి వెళ్లిన ఎమ్మెల్యేను వీఅర్ఎలు అడ్డుకోవడంతో అదివారం మిర్యాలగూడ మండలం ఉట్లపల్లిలో ఉద్రిక్త వాతావరణం నెలకొనకుండా ముందస్తు పోలీసులు బందోబస్తు ఏరాప్టు చేశారు. రాష్ట్ర వీఅర్ఎ జెఎసి నాయకుల అదేశానుసారం మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించేందుకు కుటుంబ సభ్యులు ఏరాప్టుట్లు చేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి , గాయకుడు, వైఎన్అర్‌టిపి రాష్ట్ర నాయకుడు ఏపూరి సోమన్న, వీఅర్ఎల రాష్ట్ర జెఎసి నాయకుడు దాదేమియాలు వెంకటేశ్వర్లు మృతదేహాన్ని సందర్శించి తమ సంతాపాన్ని వ్యక్తం చేశారు. అనంతరం వారు మాటాల్డుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజావ్యతిరేక విధానాలను అవలంభిస్తుందని అరోపించారు. వీఅర్ఎల అత్మహత్యలకు ప్రభుత్వమే కారణమన్నారు. వీఅర్ఎల రాష్ట్ర జెఎసి నాయకులు పలువురు మాటాల్డుతూ ఇతర రాష్ట్రాలో పరామర్శలకు వెళ్లే ముఖ్యమంత్రి తెలంగాణలో అత్మహత్యలకు పాలపడుతున్న వీఅర్ఎల కుటుంబాలను పరామర్శించాలని డిమాండ్ చేశారు. వీఅర్ఎ వెంకటేశ్వర్లు అంత్యక్రియలో పాల్గొనేందుకు వివిధ ప్రాంతాల నుంచి ఉట్లపల్లి గ్రామానికి వీఅర్ఎలు చేరుకుంటున్న సందర్భంలో పోలీసులు సుమారు 150మంది పైగా పహారా నిర్వహించి గ్రామంలో ఎలాంటి ఉద్రిక్త వాతావరణం నెలకొనకుండా బందోబస్తు నిర్వహించారు. గ్రామానికి పోలిమేరలో పోలీస్ బందోబస్తు నిర్వహించడంతో పాటు కొంతమందిని అదుపులోకి తీసుకొని వాడపల్లి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. పోలీస్ అంక్షలు విధించినప్పటికీ వీఅర్ఎలు, పలు సంఘాల నాయకులు భారీగా గ్రామానికి చేరుకొని అంత్యక్రియలో పాల్గొన్నారు. మధ్యాహ్నం 12 గంటల వరకు అంత్యక్రియలు పూర్తయ్యే వరకు పోలీస్ బలగాలు బందోబస్తులో పాల్గొన్నారు.

## నుచ్చు రవిని సన్మానించిన అబ్బగాని

**భువనగిరి, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త :**



మండలంలోని కూనూరు గ్రామానికి చెందిన నుచ్చు రవి కెమిస్ట్రీ విభాగంలో డాక్టరేట్ పొందిన సందర్భంగా మార్కెట్ కమిటి మాజి వైస్ చైర్మన్ అబ్బగాని వెంకటేశ్‌గౌడ్ ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వెంకటగౌడ్ మాట్లాడుతూ మామూలు వ్యవసాయ కుటుంబంలో జన్మించి డాక్టరేట్ చేయడం గ్రామానికి చాలా గౌరవంగా ఉందని ఇలాంటి వ్యక్తులను యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణి

**భువనగిరి, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త :**



మండలంలోని తాజ్‌పూర్ గ్రామానికి చెందిన ఒరుగంటి కృష్ణ అనారోగ్యానికి గురికాగా సిఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకోగా ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డి సహకారంతో మంజూరైన రూ.60 వేల చెక్కును టిఆర్ఎస్ జిల్లా నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు ర్యాకల శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ సురేష చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ర్యాకల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తు న్న సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూ చించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గంజి సందీప్, ఒరుగంటి శ్రీనివాస్, నాయకులు రామస్వామి, పండుగ కిరణ్, అహ్మద్, రాంపల్లి మల్లేశ్‌గౌడ్, బిక్కూరి మహేష్, దేవునూరి బాస్కర్, పల్లెపాటి సాయికుమార్, పండుగ సత్తయ్య తదితరులు పాల్గొన్నారు. అలాగే చీమలకొండూర్ గ్రామానికి చెందిన మంగ బిక్షపతి అనారోగ్యానికి గురికాగా ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డి సహకారంతో రూ.16 వేల రిలీఫ్ ఫండ్‌ను సర్పంచ్ జిలుగు సతీష్ పవన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పలెల్ల జహంగీర్, నర్సింహ, నర్సింగ్‌రావు, బాలస్వామి, గాజుల నవీన్, నల్లమాస కృష్ణ, మంగ పాండు, అంగడి కృష్ణ, తోటకూరి నాని తదితరులు పాల్గొన్నారు.

## ఆద్యాత్మికతతోనే ప్రశాంతత

**భూదాన్‌పోచంపల్లి రూరల్, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త :**



ఆద్యాత్మికతతోనే మానసిక ప్రశాంత లభిస్తుందని డిసిసి అధ్యక్షులు కుంభం అనీల్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని దేశ్‌ముఖి గ్రామంలో ఆయన వియాకున్ని సందర్శించి ఆయన ప్రత్యేక పూజలు చేశారు. ప్రజలందరూ భక్తిభావం కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు పాక మల్లేశ్ యాదవ్, ఉపాధ్యక్షులు అనిరెడ్డి జగన్‌రెడ్డి, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కనమోని శంకర్ యాదవ్, పట్టణ ప్రధాన కార్యద్శి బండారు ప్రకాష్‌రెడ్డి, ఉపసర్పంచ్ మచ్చేందర్ యాదవ్, నాయకులు గూండాల రాజారాం, దాసర్ల జంయ్య, దుర్గం జంగయ్య, కర్రోల్ల చిన్న తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో యువకుడు మృతి

**భూదాన్‌పోచంపల్లి రూరల్, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త :**

గణేష్ నిమజ్జన ఏర్పాటులో విద్యుత్ షాక్‌తో యువకుడు మృతిచెందిన సంఘటన శనివారం రాత్రి మండలంలో చోటుచేసుకుంది. బాధితుల వివరాల ప్రకారం వంకమామిడి గ్రామానికి చెందిన పీగుల జశ్వంత్(15) యువకుడు 10వ తరగతి చదువుతున్నాడు. గ్రామంలో రెబల్ యూత్ అసోసియేషన్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక ఉత్సవాల్లో భాగంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. నిమజ్జన కార్యక్రమంలో భాగంగా డిజె సౌండ్ బాక్స్ కరెంటు ఏర్పాటుకు జశ్వంత్ నిమగ్నం కాగా కరెంటు వైరు స్లీవ్ గమనించని యశ్వంత్ దాన్ని పట్టుకుని తన స్నేహితుడు చింటుతో కలిసి బోర్డు ఏర్పాటు చేస్తుండగా కరెంటు షాక్ రావడంతో చింటు ఎగిరి పడ్డాడు. చింటు ఏమైందని చూశారు. కానీ జశ్వంత్‌ను ఎవ్వరూ పట్టించుకోలేదు. జశ్వంత్ కింద పడి కొట్టుకోవడంతో చికిత్స నిమిత్తం చౌటుప్పల్ ఏరియా ఆసప్త్రికి తరలించగా చికిత్స పొందుతూ యువకుడు మృతిచెందాడు. కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై సైదిరెడ్డి తెలిపారు.

## హాజీపూర్ సర్పంచ్‌ను పార్టీలోకి ఆహ్వానిస్తున్నాం

**బొమ్మలరామారం, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త :**



కాంగ్రెస్ పార్టీకి చెందిన హాజీపూర్ సర్పంచ్ తిరుమల కవిత వెంకటేష్‌ను టిఆర్ఎస్‌లోకి స్వాగతిస్తున్నామని టిఆర్ఎస్ మండల అధ్యక్షులు పోలగోని వెంకటేష్ గౌడ్ అన్నారు. ఆదివారం విలేకర్లతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి పాలనకు ఆకర్శితురాలై టిఆర్ఎస్ పార్టీలో చేరేందుకు సిద్దం కావడాన్ని తాము ఆహ్వానిస్తున్నట్లు ఆయన తెలిపారు. జవహర్‌నగర్ కార్పోరేటర్ మేక లలిత యాదవ్‌తో కలిసి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను కలిసి స్వయంగా సర్పంచ్ చేరుతున్న విషయాన్ని చెప్పారని హాజీపూర్ గ్రామంలో బ్రిడ్జి నిర్మాణానికి మరియు సైకో కిల్లర్ శ్రీనివాస్ రెడ్డి చేతుల్లో బలైన కుటుంబాలకు డబుల్ బెండ్‌రూం ఇండ్లపై ఆమెకు వినతి అందించడంతో గతంలో హాజీపూర్ బ్రిడ్జికి రూ.6 కోట్ల 30 లక్షలు మంజూరయ్యాయని, టెండర్‌లో సిద్దార్ధ కన్‌స్ట్రక్షన్ వారికి టెండర్ దక్కిందని త్వరలోనే బ్రిడ్జి పనులు ప్రారంభిస్తామని తెలిపారు. హాజీపూర్ రోడ్డుకు రూ.కోటి 66 లక్షలతో బీటి రోడ్డు కూడా మంజైరైందని టెండర్‌లో భాగంగా ఆర్ అండ్ కన్‌స్ట్రక్షన్ వారికి టెండర్ దక్కిందని, ఎడతెరపు లేని వర్షాల కారణంగా పనులు ప్రారంభించలేదని, త్వరలోనే పనులు ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ కుశంగల సత్యనారాయణ, పిఎసిఎస్ చైర్మన్ బాల్‌నర్సింహ యాదవ్, టిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి గుర్రాల లక్ష్మారెడ్డి, నాయకులు కట్ట శ్రీకాంత్‌గౌడ్, సర్పంచ్‌లు మేడబోయిన గణేష్, పూడూరి నవీన్‌గౌడ్, మచ్చ శ్రీనివాస్‌గౌడ్, కుక్కదూగ ఉపెందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విఘ్ననాధుని నిమజ్జనం

**భువనగిరి, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త :**



పట్టణంలోని శ్రీరామ యూత్ అసోసియేషన్ ఆద్వర్యంలో వినాయక నిమజ్జనం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హోటల్ వివేరా అదినేత సద్ది వెంకట్‌రెడ్డి వినాయక మండపం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఘననాధునికి ఘనంగా విడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ యూత్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు రాజు, సంతోష్, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## రామేశ్వర, చిదంబరం ఆలయాల సందర్శన

**యాదగిరిగుట్ట, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త:**



రాజపేట శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో వినాయక నవరాత్రి ఉత్సవాల వినాయకుని నిమజ్జనం అనంతరం సభ్యుల బృందం ఆదివారం శ్రీ రామేశ్వరంలోని సైకత లింగం అంతకుముందు చిదంబరంలోని శ్రీ నటరాజ స్వామి వారి ఆలయంలను దర్శించుకున్నారు. శ్రీ రామేశ్వరంలోని 22 తీర్థాల స్నానం ఆచరించారు. అనంతరం శ్రీలంక- భారత్ సరిహద్దులోని ధనుష్ కోటి వద్ద గల శ్రీరామ చేతువు దర్శించుకున్నారు. సముద్రం స్నానాలు చేసి సంతోషంగా గడిపారు. 12 మంది సభ్యుల బృందం ఈ యాత్రలో పాల్గొన్నారు.

## వృత్తితో జీవనం కోసం బీర్ల ఐలయ్య ఆధ్వర్యంలో డప్పుల పంపిణి

**రాజపేట సెప్టెంబర్ 11 ప్రభాతవార్త:**



రాజపేట మండలం రేణి కుంట గ్రామంలో ఎస్సీ కులస్తులు బీర్ల ఐలయ్య కాంగ్రెస్ పార్టీ ఆలేరు నియోజకవర్గం ఇన్చార్జిని కలిసి మా వృత్తితో జీవనం సాగించే డప్పులను ఇవ్వమని కోరగా వెంటనే స్పందించి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మహేందర్ గౌడ్, మండల యువ నాయకులు రంగ ఆంజనేయులు, ఐరేని నవీన్ కుమార్, కోర మల్లయ్య, రంగ ప్రశాంత్, రంగ భాస్కర్, డప్పు రాజు, రాంగ్ గళ్ళ మాతయ్య, భూపాల్ భాస్కర్, కుల పెద్దలు, కులస్తులు పాల్గొన్నారు.

## రఘునాథపురం మండలం కోసం 33వ రోజు సాగిన దీక్ష

**రాజపేట, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త:**



రాజపేట మండలం రఘునాథపురం గ్రామాన్ని మండలం గా ప్రకటించాలని కోరుతూ ఆదివారం 33వ రోజు దీక్షను కొనసాగించారు. పొట్టి మర్రి వద్ద రఘునాథపురం జేఏసీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న దీక్షతో 12 గ్రామాల వారు మద్దతు తెలుపగా 1992 -93 ఎస్ఎస్సి బ్యాచ్ విద్యార్థులు మాజీ సర్పంచి వ0చ వీరారెడ్డి సంఘీభావం తెలిపారు. మండలం గా ప్రకటించే వరకు వెనకడుగు వేసే ప్రశ్న లేదని జెఎసి నాయకులు తేల్చి చెప్పారు. నినాదాలు చేశారు.

## ప్రమాదకరంగా మారిన కురారం చెరువు అలుగు

**ప్రభుత్వ విప్ ఆదేశించినా స్పందించని అధికారులు**

**రాజపేట సెప్టెంబర్ 11 ప్రభాతవార్త:**



రాజాపేట మండలం కుర్రారం గ్రామ పరిధిలోని పెద్ద చెరువు అలుగు ప్రమాదం అంచునకు చేరుకుంది. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో చెరువు అలుగు ముందు బిస్మెట్ ధ్వంసం అయింది. దీంతో ఆలుగు ఏ సమయంలో కూలిపోతుందో నని గ్రామస్తులు రైతులు భయాందోళన చెందుతున్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలతో అలుగుకు బుంగపడడంతో సర్పంచి గ్రామస్తులు రైతులు మూడు రోజుల కష్టపడి తాత్కాలికంగా మరమ్మత్తులు చేపట్టగా ఆ సమయంలో ఐబీ అధికారులు వచ్చి ఏ పనులు చేపట్టకపోవడంతో రైతులు చెరువు అలుగును పరిశీలించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఆదేశాలు జారీ చేస్తూ రెండు రోజుల్లో మరమ్మత్తులు చేపట్టాలని ఆదేశించారు. కాగా అధికారులు పట్టించుకోకపోవడంతో రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో అలుగు ముందు భాగం ధ్వంసమైంది .పరిస్థితి చూస్తుంటే కుర్రారం గ్రామం తో పాటు మీప పారుపల్లి, బూరుగుపల్లి ,నమిల, వెంకటాపురం, కొలనుపాక, గ్రామాల రైతులు ప్రజలు ఇబ్బందులు పడునున్నారు. ఇప్పటికైనా వెంటనే చర్యలు చేపడతారని రైతులు కోరుతున్నారు.

## కుంభం అనీల్‌కుమార్‌రెడ్డి ఆర్ధిక సహాయం

**భువనగిరి, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త :**

మండలంలోని బండసోమారం గ్రామంలో సుర్వంగ రాజు కుమారుడు సుర్వంగ దుర్గా ప్రసాద్ అనారోగ్యానికి గురికాగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుంభం అనీల్‌కుమార్ రెడ్డి వారిని పరామర్శించి రూ.20 వేల ఆర్ధిక సహాయం అందజేశారు. అలాగే గ్రామంలోని పలు వినాయక మండపాలను సందర్శించి గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నానెం పద్మా కృష్ణగౌడ్, మాజి సర్పంచ్ సుర్వంగ మాధవి అయిలయ్య, డిసిసి ప్రధాన కార్యదర్శి నానెం కృష్ణాగౌడ్, మండల పార్టీ అధ్యక్షులు కోట స్వామి, కూనూరు ఎంపిటిసి పాశం శివానంద్, యువజన నాయకులు జువ్వగాని శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## పనికి తగ్గ వేతనం చెల్లించాలి : బృందా కారత్

**భువనగిరి, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త :**



జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని బిజెపి ప్రభుత్వం బలహీనపరుస్తుందని పనికి తగ్గ వేతనంలేదని కనీస వేతనం అమలు చేయాలని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యురాలు, మాజి ఎంపి బృందా కారత్ పేర్కొన్నారు. మండలంలోని అనాజిపురం గ్రామంలో ఆదివారం జాతీయ గ్రామీణ ఉపాధి కార్మికులతో ముఖాముఖి కార్యక్రమం వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అనేక పోరాటాల ఫలితంగా సాధించుకున్న గ్రామీణ ఉపాధిహామి చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చినాక ఉపాధిహామి చట్టానికి ప్రతీ బడ్జెట్‌లో నిధులు తగ్గిస్తూ చట్టాన్ని వలహీనపరుస్తూ ఎత్తివేయాలని కుట్ర చేస్తుందని విమర్శించారు. నేటికీ కూలీలకు పనికితగ్గ వేతనం లేదని, కనీస వేతనం అమలు చేయడంలేదని, కొలతల ఆదారంగా కూలీలు ఇవ్వడంతో శ్రమ దోపిడికి గురవుతున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం కొలతలతో సంబందంలేకుండా కనీస కూలీ రోజుకు రూ.600 ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే కూలీలు ఆరోగ్యపరంగా పోషకారం అందించాలని అన్నారు. ఒంటరి మహిళలకు ప్రభుత్వం తగిన బాధ్యత తీసుకోపోవడంతో అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. గ్రామీణ ఉపాధిలో చనిపోయిన వారికి ఎక్సిగ్రేషియా ఇవ్వడంలేదని, పనిప్రదేశంలో గాయపడిన, చనిపోయిన వారికి ప్రభుత్వం రూ.10 లక్షల ఎక్సిగ్రేషియా చెల్లించాన్నారు. పని ప్రదేశాల్లో మంచి నీళ్లు, టెంటు, మెడికల్ కిట్టు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం పార, గడ్డపార, తట్ట ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జాతీయ కార్యదర్శి టి.జో్యతి, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకటరాములు, గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు ధర్మా నాయక్, సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బొప్పని పద్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ, ఐద్వా జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనురాధ, గ్రామ సర్పంచ్ ఏదునూరి ప్రేమలత మల్లేశం, ఎంపిటిసిల సంఘం జిల్లా అధ్యక్షురాలు గునుగుంట్ల కల్పన శ్రీనివాస్, నాయకులు గడ్డం వెంకటేష్, ఏదునూరి మల్లేశం, గునుగుంట్ల శ్రీనివాస్, బొల్లెపల్లి కుమార్, ఏదునూరి మల్లేశం, అబ్దుల్లాపురం వెంకటేష్, వనం రాజు, జిల్లల్ల పెంటయ్య, ఏదునూరి వెంకటేశం, కొండ అశోక్, బిక్షపతి, బాలయ్య, జిట్ట అంజిరెడ్డి, ఎల్లంల వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సమస్యల కోసమే ఎమ్మెల్సీని కలిసాను

**బొమ్మలరామారం, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త :**

సైకో కిల్లర్ మర్రి శ్రీనివాస్‌రెడ్డి చేతుల్లో బలైన కుటుంబాల కోసం మరియు గ్రామ అభివృద్ధి పనుల కోసమే ఎమ్మెల్సీ కవితను కలిసానని తాను పార్టీ మారడంలేదని ఆమె అన్నారు. రాష్ట్రంలో ఎవరూ అధికారంలో ఉంటే వారిని కలవడం తప్పా అని ప్రశ్నించారు. పార్టీలోకి వస్తున్న అనే వార్తను తాము పూర్తిగా ఖండిస్తున్నామని తెలిపారు.

## పోలీస్ నియామకాల్లో అవకతవకలు

**అడ్డగూడూర్, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త :**

ఇటీవల పోలీస్ నియామక మార్కుల్లో అవకతవకలను వెంటనే సరిచేయాలని రాష్ట్ర వ్యాప్తంగా ఎంఆర్‌పిఎస్ దాని అనుబంద సంఘాల డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన తప్పిదాల వల్ల ఎస్సి, ఎస్టి, బిసి మైనార్టీ విద్యార్థులకు కటాఫ్ మార్కుల్లో ఎక్కువ శాతం పెంచడం వల్ల అన్యాయం జరుగుతుందని పోలీస్ బోర్డు చైర్మన్ శ్రీనివాసరావును వెంటనే సస్పెండ్ చేయాలని ఎంఎస్‌ఎఫ్ డిమాండ్ చేసింది. రాజ్యాంగం ప్రకారం రిజర్వేషన్‌లను అమలు చేయాల్సిందిగా ఎంఎస్‌ఎఫ్ అడ్డగూడూర్ మండల ఇంచార్జ్ బాలెంల మహేందర్ డిమాండ్ చేశారు. ఈ నెల 12,13వ తేదిన బాధితులకు న్యాయం జరగడానికి ఇంధిరా పార్క్ వద్ద నిరాహార దీక్ష చేపట్టాలని ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పిలుపునిచ్చినట్లు తెలిపారు.

## స్వచ్ఛ గురుకులం ముగింపు

**అడ్డగూడూర్, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త :**

గురుకుల పాఠశాలలో స్వచ్ఛ గురుకులం పేరిట పాఠశాలలోని పరిసరాల పరిశుభ్రత, హరితహార మొక్కల నాటడం, పలు కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులకు క్రీడోత్సవాలు నిర్వహించారు. ముగింపు కార్యక్రమంలో భాగంగా ఎలిజబెత్ రాణికి సంతాపంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. ముగింపు ప్రతిజ్ఞను ఇంగ్లీష్, తెలుగు బాషల్లో చేశారు.

## జూడో యాత్ర విజయవంతం కోసం ప్రత్యేక పూజలు



**చౌటుప్పల్, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త**
కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ చేపట్టిన జూడో యాత్ర విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ ఆదివారం ఎస్.లింగోటం గ్రామంలోని ఓంకార స్వామి ఆలయంలో కాంగ్రెస్ శ్రేణులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మనుగోడు ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని పాలాయి శ్రవంతి విజయాన్ని కాంక్షిస్తూ గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో డిసిసి కార్యదర్శి ఆకుల ఇంద్రసేనారెడ్డి, భీమిడి ప్రదీప్, మాజీ సర్పంచు సుర్వి నర్సింహా, ఎంపిటిసి నాగయ్య తదితరులున్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**సంస్థాన్‌నారాయణపురం, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త**
సంస్థాన్‌నారాయణపురం మండలం పుట్టపాక గ్రామానికి చెందిన షేక్ జానీ గత కొంత కాలంగా అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుని కుటుంబానకిఇ సిపిఎం సీనియర్ నాయకులు దొంతగాని పెద్దులు, గ్రామ శాఖ ఆధ్వర్యంలో వారి కుటుంబానికి సమకూర్చిన రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచు వర్కాల చంద్రశేఖర్, వార్డు సభ్యులు శ్రీకాంత్, సిపిఎం గ్రామశాఖ కార్యదర్శి పిట్ట రాములు, దొంతగోని అమరేందర్, నక్క కృష్ణ, బోయిని మల్లేశం, జనగం అంజయ్య, నడికుడి నర్సింహా, కర్నాటి లింగస్వామి, జోకు రామచంద్రం, కర్నాటి రామచంద్రం తదితరులున్నారు.

## ఘనంగా వినాయకుని వీడ్కోలు
## ఆనందోత్సాహాలతో శోభాయాత్ర

**నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త**
వినాయకనవరాత్రి ఉత్సవాల ముగింపుతో వాడవాడలా నెలకొన్న విఘ్ననాయకులకు ప్రజలు వీడ్కోలు పలికారు.ఆదివారం మండల కేంద్రంలోని వాసవి భవన్‌లో పట్టణ ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆదివారం స్వామి వారి శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు.ఆర్యవైశ్య మహిళలు, పురుషులు, పిన్న పెద్ద ప్రతీ ఒక్కరూ ఎంతో ఉత్సాహంగా బ్యాండు చప్పుళ్ళు, కోలాటాలతో స్వామి వారికి ఘనమైన వీడ్కోలు పలికారు.గత తొమ్మిది రోజులుగా భక్తి శ్రద్ధలతో స్వామి వారిని పూజించి తమను అన్ని వేళలా కాపాడుతూ ఉండమని కోరుతూ భక్తులు వినాయకుని సాగనంపారు.శనివారం స్వామి వారి లడ్డూపాటను నిర్వహించగా పట్టణ కేంద్రానికి చెందిన పసునూరి చంద్రశేఖర్ కైవసం చేసుకున్నారు.మధ్యాహ్నం స్వామి వారి సన్నిధిలో అన్నప్రసాద వితరణ అనంతరం ఘనంగా శోభాయాత్ర ప్రారంభమయి ప్రధాన వీధుల్లో సాగిన అనంతరం నిమజ్జనానికి తరలారు.శోభాయాత్ర ఆద్యంతం మహిళలు కోలాటాలతో పాల్గొనడం విశేషం.కార్యక్రమాలలో ఉత్సవ నిర్వహణ కమిటి సభ్యులు, ఆర్యవైశ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కన్నుల పండువగా నిమజ్జనాలు

**చింతపల్లి సెప్టెంబర్ 11 ప్రభాతవార్త**





చింతపల్లి మండలపరిధిలోని పలు గ్రామాలలో నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ఏరాప్టు చేసిన గణేష్ మండపాలలో ఉత్సవ కమిటి నిర్వాహకులు, ఆయా గ్రామాల భక్తులు భక్తి శ్రద్ధలతో 9 రోజులు పూజలు నిర్వహించి ఆదివారం వివిధ మండపాలలోని విఘ్నేశ్వరుని విగ్రహాలను నిమజ్జనానికి భక్తులు తరలించారు. ఈ సందర్భగా వివిధ గ్రామాలలో యువకులు ఉత్సాహంతో ఆయా మండపాల వద్ద పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి లడ్డు వేలం పాటలు పాడి భక్తులు కలశం, కొబ్బరికాయలు, లడ్డును సొంతం చేసుకున్నారు. అందులో భాగంగా చింతపల్లి మండలకేంద్రంలోని బాల గణేష్ ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో ఊరే శ్రీను రూ.1 లక్ష 81 వేలకు కైవసం చేసుకున్నారు. చిన్న లడ్డు రూ.58 వేలకు ఆగి రవీందర్ అందుకునాన్నరు. అదేవిధంగా చింతపల్లి ఎక్స్‌రోడ్డుపై ఏర్పాటు చేసిన వినాయకుడి వద్ద ఉప్పల మోహన్‌బాబు రూ.1 లక్ష 56 వేలకు పెద్ద లడ్డు కైవసం చేసు కోగా, చిన్న లడ్డును ఎడవెల్లి వెంకటయ్య రూ.56 వేలకు కైవసం చేసుకున్నారు. అదేవిధంగా ధైర్యపురితండాలో రూ.1 లక్షకు శక్రునాయక్ పెద్ద లడ్డును అందుకున్నారు. మాల్ వెంకటేశ్వరనగర్‌లోని వివిధ మండపాల వద్ద యువకులు లడ్డు వేలం పాటలు పాడారు. సాయి గణేష్ ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో వేలం పాట పాడిన లడ్డు రూ.15,116లకు, ఆడబాల పందు బ్రదర్స్ చేజిక్కించుకున్నారు. చిన్న లడ్డు శివశక్తి కిరాణం యజమాని రూ.16 వేల 05 లకు దక్కించుకున్నారు. అదేవిధంగా కలశంను రూ.15,116లకు మాస సాయిఅభినవ్ దక్కించుకున్నారు. అదేవిధంగా త్రిశూల్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో యువకులు వేలంపాట పాడి డప్పు వాయిదాయ్యలతో, మేళతాళాలతో డ్యాన్సలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా మహిళలు వేసిన కోలాటం ఎంతగానో భక్తులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో సాయి గణేష్ ఉత్సవ కమిటి సభ్యులు ఊరె మహేష్, మాసా సాయి అభినవ్, ఉప్పాల మణిచంద్ర, కొండోజు ఆదిత్య, మునగపాటి శశి, పిట్టల శివ, టిఆర్ఎస్ జిల్లా నాయకులు మాసా భాస్కర్, పందు, వేణు తదితరులు ఈ నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**మైనంపల్లి ఎంపిటిసి కొర్ర గౌతమి రాంసింగ్ నాయక్**

**దేవరకొండ, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:** తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని అంటువ్యాధులు ప్రబలకుండా చూసుకోవడం మనందరి బాధ్యత అని మైనంపల్లి ఎంపిటిసి కొర్ర గౌతమి రామ్ సింగ్ నాయక్ అన్నారు, ఆదివారం దేవరకొండ మండలం మైనంపల్లి గ్రామ పరిధిలో ఉన్న తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ మహిళ డిగ్రీ కళాశాలలో గత వారం రోజులుగా నిర్వహిస్తున్న స్వచ్ గురుకుల కార్యక్రమం ముగింపు సమావేశంలో పాల్గొని ఆమె మాట్లాడారు, ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని తద్వారా అంటువ్యాధులు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉండేలా చూసుకోవాలన్నారు, ఈ కార్యక్రమంలో స్థానిక ఉపసర్పంచ్ వెంకట్, విద్యుత్ లైన్మెన్ రాజు నాయక్, కళాశాల ప్రిన్సిపాల్ శ్యామల, వైస్ ప్రిన్సిపాల్ జ్ఞానేశ్వరి, స్వాతి, ప్రసన్న లక్ష్మి, లౌక్య, పరమేశ్వరి, శ్వేత, భావన, అంజుమ్ తదితరులు పాల్గొన్నారు,

## శిక్షణా తరగతులను జయప్రదం చేయండి

**భూదాన్ పోచంపల్లి రూరల్ సెప్టెంబర్ 11 ( ప్రభాతవార్త:**
అక్టోబర్ 1 నుండి 4 వ తేదీ వరకు చీరాలలో నిర్వహించే చేనేత ఉత్పత్తుల ప్రదర్శన, చేనేత చేతివృత్తుల శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని చేనేత జన సమాఖ్య జాతీయ అధ్యక్షుడు మాచర్ల మోహన్ రావు కోరారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ చీరాలలో వి ఆర్ ఎస్ అండ్ వై ఆర్ ఎన్ వాడరేవు కాలేజీలో నిర్వహించే జాతీయ సదస్సుకు చేనేత ప్రతినిధులు స్వచ్ఛందంగా హాజరుకావాలని అన్నారు. ఈ సమావేశంలో నాయకులు ఏలే బిక్షపతి, చింతకింది రమేష్, తడక యాదగిరి ,కర్నాటి పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ధిక సహాయం అందజేత

**చౌటుప్పల్, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త**
చౌటుప్పల్ మున్సిపాలిటీలోని లింగోజిగూడెంకు చెందిన ఊదరి లింగస్వామి గత కొంత కాలంగా అనారోగ్యంతో ఆడపతున్నాడు. అతని పూర్వ మిత్రులు 10వ తరగతి బ్యాచ్ స్నేహితులు తమవంతు సహాయంగా సమకూర్చిన రూ.52500ల నగదు, క్వింటా బియ్యంను కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్నెపల్లి రంగారెడ్డి, బచ్చ శంకర్, తోకల ఉపేందర్‌రెడ్డి, బంగారు అంజయ్య, యాట మహేందర్, ఎం.పరమేష్, పెండెం భాస్కర్, రాదారపు లింగస్వామి, సుక్క లింగస్వామి తదితరులున్నారు.

## మిత్ర యూత్ ఆధ్వర్యంలో అన్నదానం

**చౌటుప్పల్, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త**



చౌటుప్పల్ మున్సిపాలిటీలోని విద్యానగర్ లోని మిత్ర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద ఆదివారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించగా మున్సిపల్ ఛైర్మన్ వెన్‌రెడ్డి రాజు, చౌటుప్పల్ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాస్‌లు సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో వారు పాల్గొనాన్నరు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పోలోజు శ్రీధర్‌బాబు, తాడూరి శిరీష పరమేష్, కాలనీ వాసులు చిలుకల శ్రీనివాస్, కోడెం రాములు, తూర్పునూరి కృష్ణ, బొంగు మహేష్, స్వామి, వంశీ, సాయి, రమేష్, మని, సునిల్, అబి, తేజ్, మహేష్, శ్రీనివాస్‌చారి తదితరులున్నారు.

## బిజెపిలో భారీ చేరికలు

**చౌటుప్పల్, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త**



కతెలంగాణ రాష్ట్రంలో రానున్న ఎన్నికల్లో బిజెపి భారీ విజయం సాధించి కేంద్రంలో, రాష్ట్రంలో ప్రభుత్వాలను ఏర్పాటు చేయడం ఖాయమని బిజెపి రాష్ట్ర ఇంచార్జ్ సునీల్ బన్సల్ అన్నారు. మండలంలోని ఆరెగూడెంకు చెందిన గండికోట తిరుమలేష్, అంజయ్య, గోవర్ధన్, సుధాకర్, రాజు, చంద్రయ్య, వెంకటేవం, చక్రవర్తి, కిష్టయ్య, శ్రీను, నిమ్మల రాజు తదితరులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, గొంగిడి మనోహర్‌రెడ్డిల సమక్షంలో బన్సల్ ఆధ్వర్యంలో బిజెపిలో చేరారు. చేరిన వారికి బిజెపి కండువాలను వేసి స్వాగతం పలికారు. కార్యక్రమంలో దోనూరి వీరారెడ్డి, దూడల భిక్షం, మునగాల తిరుపతిరెడ్డి, అనంతుల అయిలయ్య, గంగనబోయిన అయిలయ్య, చీరాల రవి, మునగాల అమోనందరెడ్డి, మహిపాల్‌రెడ్డి తదిరతులున్నారు.

## స్వర్ణకార సంఘం నూతన కార్యవర్గం

**చౌటుప్పల్, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త**
చౌటుప్పల్ మండల స్వర్ణకార సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా కందుకూరి కిషోర్‌కుమార ; ప్రధాన కార్యదర్శిగా ముటుకుల్లోజు శ్రావణ్‌లు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో తంగళ్లపల్లి నర్సింహాచారి, కీసరి శ్రీకాంత్, కన్నెకంటి సత్యంలతో పాటు చొల్లేటి లక్ష్మీనారాయణ, దాసోజు భిక్షమాచారి, ముటుకుల్లోజు మురళీధరాచారి, కృష్ణ, ముమ్మడి రాజు, రామాచారి, నరహరి, గోవర్ధన్, ప్రదీప్, శ్రీనివాసచారి, శ్రీధర్‌చారి, కొండపర్తి వెంకటాచారి, సాయి, నర్సింహాచారి, చొల్లేటి లక్ష్మీనారాయణ, సంతోష్, చొల్లేటి భిక్షమాచారి, శ్రీనివాస్ తదితరులున్నారు.

## రోడ్డును తవ్వారు.... వదిలేశారు...
## నిలిచిన రోడ్డు విస్తరణ పనులు...

**భూదాన్ పోచంపల్లి రూరల్ సెప్టెంబర్ 11 ( ప్రభాతవార్త:**
పాలకుల పట్టింపు లేని తనం... అధికారులు కాంట్రాక్టర్ అలసత్వం... వెరసి రహదారి కంకర రాళ్లతో అడుగుకో గుంత ... గజానికో బొందలా మారింది. రోడ్డు విస్తరణ పనులలో జాప్యం కొనసాగుతుంది. రహదారి తవ్వకం కంకర రాళ్లతో రోడ్డు ప్రజలు నిత్యం నరకం అనుభవిస్తూ ప్రమాదకరంగా పయనిస్తున్నారు. రోడ్డు ను తవ్వి మధ్యలో వదిలేయడంతో దుకాణదారులు చిరు వ్యాపారులు బ్యాంకులకు వెళ్లేవారు వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నిధులున్నా నిర్లక్ష్యం తో రోడ్డు విస్తరణ పనులు జరగక మూడు అ డు గులు ముందుకు ఆరు అడుగులు వెనక్కి అన్న చందంగా మారింది. రాష్ట్ర రాజధానికి సుమారు నలభై కిలోమీటర్ల దూరంలో ప్రపంచ పర్యాటక ఉత్తమ గ్రామం భూదాన్ పోచంపల్లి . వ్యాపార వాణిజ్య దుకాణాలు జనాభా విస్తరించడంతో వాహనాల రద్ది ట్రాఫిక్ పెరిగింది. దీంతో గాంధీ విగ్రహం నుండి పోలీస్ స్టేషన్ వరకు 1.6 కిలోమీటర్ల మేర రోడ్డును నాలుగు లైన్లుగా విస్తరించేందుకు ప్రభుత్వం టియుఎఫ్ఐడిసి కింద 4.50 కోట్ల నిధులు మంజూరు చేశారు. 2019 లో రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన జరిగింది. బువనగిరి ఎమ్మెల్యే పైల శేఖర్ రెడ్డి ప్రత్యేక చొరవతో గత ఏడాది పోలీస్ స్టేషన్ నుంచి చౌటుప్పల్ చౌరస్తా వరకు పనులు చేపట్టారు. డివైడ ర్ మధ్యలో మొక్కలు సెంటర్ లైటింగ్ సిస్టం ఏర్పాటు చేశారు. గతంలో మంజూరైన 4.50 కోట్ల నిధులు పోలీస్ స్టేషన్ నుండి మార్కండేశ్వర స్వామి దేవాలయం సమీపం వరకు రోడ్డు వేయడానికి మాత్రమే సరిపోయాయి. నిధుల కొరతతో పనులు ఆరునెలలపాటు నిలిచిపోయాయి. ప్రభుత్వం 1.89 కోట్ల నిధులు మంజూరు కావడంతో పెండింగ్లో ఉన్న రోడ్డు పనులకు 2022 ఫిబ్రవరి 28, న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. దీంతో రోడ్డు మార్కండేశ్వర దేవాలయం నుండి గాంధీ విగ్రహం వరకు రోడ్డు విస్తరణ పనులు ప్రారంభించారు. రోడ్డుకు ఒక వైపున తవ్వి కంకర పోసి చేతులెత్తేశారు. మరోవైపు గుంత తీసి వదిలేశారు. దీంతో రోడ్డు ఇరుకుగా మా రి వాహనదారులు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్లు తవ్వి మధ్యలో వదిలేయడంతో దుకాణదారులు చిరువ్యాపారులు బ్యాంకులకు వెళ్లే వినియోగదారులు ఇబ్బందులు పడుతు నీ డగా ,వ్యాపారస్తులు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు . నిధులు ఉన్న రోడ్డు పనులు జాప్యం అవుతున్నాయని, దుకాణదారులు స్వచ్ఛందంగా మార్కింగ్ మేరకు సెట్ బ్యాక్ చేసు కోవాలని అధికారులు చూపిన శ్రద్ధ రోడ్డు పనులు త్వరగా చేపట్టడంలో ఎందుకు చిత్తశుద్ధి చూపడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇకనైనా నాయకులు అధికారులు తగిన చర్యలు తీసుకొని రోడ్డు విస్తరణ పనులు త్వరగా చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## ఇండియన్‌పాలిటి:

**రాజ్యాంగ ప్రవేశిక:**
ప్రవేశిక రాజ్యాంగానికి ఉపోద్ఘాతం, పీఠిక, మాతృక వంటిది.
భారత రాజ్యాంగం ప్రవేశికతో ప్రారంభమవుతుంది.
1946, డిసెంబరు 13న రాజ్యాంగ పరిషత్‌లో జవహర్‌లాల్‌నెహ్రూ ప్రవేశపెట్టిన లక్ష్యాలు ఆశయాల తీర్మానం ప్రవేశికకు మూలాధారం.
భారతదేశ సామాజిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక పునాదులను ఆధారం చేసుకుని, భవిష్యత్తులో మన రాజ్యాంగం సాధించాల్సిన లక్ష్యాలు, ఆశయాలను రాజ్యాంగ నిర్మాతలు భారత రాజ్యాంగ పీఠికలో పొందుపరిచారు.

**ప్రవేశికకు ప్రేరణ:**
అమెరికా రాజ్యాంగం:
రాజ్యాంగ ప్రవేశికను అమెరికా నుంచి గ్రహించారు.. అమెరికా రాజ్యాంగం కూడా ప్రవేశికతోనే మొదలవుతుంది.
ఫ్రెంచి విప్లవం: ప్రవేశికకు మూలాధారమైన స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, న్యాయం అనే భావనలను ఫ్రెంచి విప్లవం నుంచి తీసుకోవడం జరిగింది.
రష్యా విప్లవం: సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయం అనే ఆదర్శాలను రష్యా విప్లవం నుంచి సంగ్రహించాం.
లక్ష్యాల తీర్మానం: జవహర్‌లాల్ నెహ్రూ అందించిన చారిత్రక లక్ష్యాల, ఆశయాల తీర్మానం రాజ్యాంగ రూపకర్తల ప్రవేశికను రూపొందించడంలో దిక్సూచిలా పనిచేసింది.

**ప్రవేశిక:**
భారతదేశ ప్రజలమైన మేము భారతదేశాన్ని సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా నిర్మించుకోవడానికి పౌరులందరికీ
-సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని
-ఆలోచన, భావప్రకటన, విశ్వాసం, ధర్మం ఆరాధనల్లో స్వాతంత్ర్యాన్ని చేకూర్చడానికి,
-వారందరిలో వ్యక్తి గౌరవాన్ని, జాతి ఐక్యతను, అఖండతను సంరక్షిస్తూ సౌభ్రాతృత్వాన్ని పెంపొందించడానికి సత్యనిష్ఠపూర్వకంగా తీర్మానించుకుని 26, నవంబరు 1949న మన రాజ్యాంగ పరిషత్తులో పరిగ్రహించి, శాసనంగా రూపొందించుక్ను ఈ రాజ్యాంగాన్ని మాకు మేము సమర్పించుకుంటున్నాం..

**ప్రవేశిక అర్థవివరణ:**
భారత రాజ్యాం ప్రవేశికను నాలుగు విభాగాలుగా విభజించి అధ్యయనం చేయవచ్చు.
1. అధికారానికి మూలం: భారత ప్రజలమైన మేము చిత్తశుద్ధితో ఈ రాజ్యాంగాన్ని రూపొందించి, అంగీకరించి, చట్టరూపంగా మాకు మేము సమర్పించుకుంటున్నాం. దీని ప్రకారం భారత రాజ్యాంగం ప్రజలకు బాధ్యత వహించే వ్యవస్థను రూపొందించింది. అన్ని ప్రభుత్వ వ్యవస్థల అధికారానికి మూలం ప్రజలు.
2. ప్రభుత్వ స్వరూపం: సార్వభౌమ, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్రగా పేర్కొన్నారు.

**సార్వభౌమాధికారం:**
భారతదేశం 1947, ఆగస్టు 15న సర్వస్వతంత్ర దేశంగా అవతరించింది. దీని ప్రకారం మన దేశ అంతరంగిక వ్యవహారాల్లో ఇతర దేశాలు జోక్యం చేసుకోకూడదు. ప్రపంచ దేశాలతో స్నేహం, శాంతి, విశ్వమానవ సౌభ్రాతృత్వం కోసం ఐక్యరాజ్యసమితిలో మనం సభ్యత్వం తీసుకున్నాం. అంతర్జాతీయ సంస్థల్లో భారతదేశం సభ్యత్వం తీసుకున్నప్పటికీ భారతదేశ సార్వభౌమత్వానికి ఎలాంటి ఆటంకం ఉండదు.

**సామ్యవాదం:**
1955లో ఆవడి జాతీయ కాంగ్రెస్ సమావేశంలో సామ్యవాద తరహా ప్రజాస్వామ్యం తమ లక్ష్యం అని మన తొలి ప్రధాన మంత్రి జవహర్‌లాల్ నెహ్రూ ప్రకటించారు. ఇందిరాగాంధీ ప్రభుత్వం 1976లో 42వ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా ప్రవేశికను సవరించి సామ్యవాద అనే పదాన్ని రాజ్యాంగానికి చేర్చింది. దీనిని సోవియేట్ యూనియన్ నుంచి తీసుకున్నారు. సామ్యవాదం అంటే ఆర్థిక న్యాయాన్ని, సమానత్వాన్ని సాధించి, వనరులను సామాజిక ప్రయోజనాలకు వినియోగించడం.
1982లో సుప్రీంకోర్టు డి.ఎస్.నకార వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో తీర్పుచెబుతూ, ఆర్థిక, సాంఘీక, జీవన ప్రమాణాల అసమానతలను రూపుమాపడం, కార్మికుందరికీ పుట్టినప్పటి నుంచి చనిపోయేంత వరకు సరైన జీవన ప్రమాణాన్ని సమకూర్చడమే సామ్యవాద లక్ష్యం.

**లౌకిక:**
ఇందిరాగాంధీ ప్రభుత్వం 1976లో 42వ రాజ్యాంగ సరవణ చట్టం ద్వారా లౌకిక అనే పదాన్ని రాజ్యాంగానికి చేర్చింది. ప్రభుత్వ వ్యవహారాల్లో మత ప్రమేయం లేని రాజ్యాంన్ని లౌకిక రాజ్యం అంటారు. దీని ప్రకారం రాజ్యానికి అధికార మతం అంటూ ఉండదు. మత వ్యవహారాల్లో రాజ్యం తటస్థంగా ఉంటుంది. ప్రభుత్వ విద్యాలయాలు, ప్రభుత్వ ధనసహాయం పొందే విద్యాలయాల్లో మతబోధన నిషేధం. మనదేశం అనాదికాలం నుంచి మత సామరస్యాన్ని అనుసరిస్తుంది. భారతదేశం బౌద్ధ, జైన మతాలకు పుట్టినిల్లు. విభిన్న మతాలు మనదేశంలో ఉన్నాయి.
ఎస్.ఆర్. బొమ్మై కేసులో సుప్రీంకోర్టు తీర్పునిస్తూ లౌకికతత్వం అనేది భారత రాజ్యాంగ మౌలిక లక్షణమని పేర్కొంది.

**ప్రజాస్వామ్యం:**
అబ్రహం లింకన్ అభిప్రాయం ప్రకారం ప్రజాస్వామ్యం అంటే ప్రజల చేత, ప్రజల కొరకు, ప్రజల యొక్క ప్రభుత్వం. ఆర్టికల్ 326 ప్రకారం మనదేశంలో 18 ఏళ్లు నిండిన వయోజనులందరికీ కుల, మత, జాతి, వర్గ, లింగ వివక్షతో సంబంధం లేకుండా సార్వత్రిక వయోజన ఓటు హక్కు కల్పించారు. నిర్దిష్ట కాల పరిమితిలో ఎన్నికలు నిర్వహించి, ప్రజలు ఎన్నుకున్న ప్రజాప్రతినిధుల ద్వారా బాధ్యతాయుతమైన ప్రభుత్వాన్ని ఏర్పాటుచేస్తున్నారు. ఈ ప్రక్రియలో ప్రజల విశ్వాసం మేరకే ప్రభుత్వాల మనుగడ కొనసాగుతుంది. దీనిలో ప్రజలే పాలకులు, ప్రజలే పాలితులు. ప్రజాస్వామ్య ప్రక్రియ ద్వారా ప్రజలు పౌరులుగా ఎదుగుతారు.
1952లో జరిగిన తొలి లోక్‌సభ సార్వత్రిక ఎన్నికల్లో 17.32 కోట్లమంది ఓటర్లు పాల్గొన్నారు. 16వ లోక్‌సభ ఎన్నికల నాటికి వారి సంఖ్య 83 కోట్లకు చేరింది.

**గణతంత్ర రాజ్యం:**
భారతదేశం 1950, జనవరి 26న గణతంత్ర రాజ్యంగా అవతరించింది. దీని ప్రకారం సర్వోన్నతాధికారం ప్రజలకు, ప్రజలు ఎన్నుకున్న ప్రతినిధులకు ఉంటుంది. రాజ్యాధినేత వారసత్వంగా కాకుండా, నిర్ణీత పదవీ కాలానికి ప్రత్యక్ష లేదా పరోక్ష పద్ధతిలో ఎన్నికవుతారు.

**రాజకీయ వ్యవస్థ లక్ష్యాలు:**
ప్రజలందరికీ సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని అందించడానికి స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం అనే ఆదర్శాలను రాజ్యాంగంలో పొందుపరిచారు. శ్రేయస్సుకు ప్రాధాన్యం ఇవ్వడం వీటి లక్ష్యం.
సామాజిక న్యాయాన్ని సాధించే అంశాలను-ప్రాథమిక హక్కుల్లోనూ, ఆర్థిక న్యాయాన్ని సాధించే అంశాలను -ఆదేశిక సూత్రాల్లోనూ, రాజకీయ న్యాయాన్ని సాధించే అంశాలను ఎన్నికల ప్రక్రియలోనూ పొందుపరిచారు.

**చట్టం అమలు తేది:**
1949 నవంబరు, 26న రాజ్యాంగాన్ని ఆమోదించటం జరిగింది. కొన్ని అంశాలు నవంబరు 26 నుంచే అమల్లోకి రాగా మిగతావి 1950, జనవరి 26 నుంచి అమల్లోకి వచ్చాయి.

**ప్రవేశికలోని ఆదర్శాలు:**
స్వేచ్ఛ:
ప్రజాస్వామ్య మూల స్థంబాల్లో స్వేచ్ఛ కీలకమైంది. ప్రతి పౌరుడికి ఆలోచనలో, భావ ప్రకటనలో, విశ్వాసంలో,ఆరాధనలో స్వేచ్ఛ ఉండాలి. స్వేచ్ఛ పరిమితులు, నిర్బంధాలు లేకుండా పరిపూర్ణ వ్యక్తి వికాసానికి అవసరమైన పరిస్థితులను కల్పించడం. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 19లో 6 రకాల స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలను పొందుపరిచారు.

**సమానత్వం:**
పుట్టుకతో మానవులంతా సమానమే. అన్ని రకాల అసమానతలను, వివక్షలను రద్దు చేసి ప్రతి వ్యక్తి తనను తాను అభివృద్ధి పరచుకోవడానికి అవసరమైన అవకాశాలను కల్పించడమే సమానత్వం.

**సౌభ్రాతృత్వం:**
సౌభ్రాతృత్వం అంటే సోదర భావం అని అర్థం. పౌరుల మధ్య సంఘీభావం, పరస్పర సోదర భావం, గౌరవ భావం ఉండాలి. 1948, డిసెంబరు 10న ఐరాస విశ్వ మానవ హక్కుల ప్రకటనలో పేర్కొన్న సౌభ్రాతృత్వం భావన ఆధారంగా సార్వజనీన సోదర భావాన్ని పెంపొందించే ఉద్దేశంతో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సైభ్రాతృత్వం అనే భావనను ప్రవేశికలో పొందుపరిచాలని ప్రతిపాదించారు. రాజ్యాంగంలోని 4వ భాగంలో ఉన్న ఆదేశిక సూత్రాల్లో ఆర్టికల్ 51 ప్రకారం ప్రపంచ దేశాల మధ్య సౌభ్రాతృత్వాన్ని, స్నేహ భావాన్ని పెంపొందించడానికి కృషి జరుగుతుంది.

**జాతీయ ఐక్యత, సమగ్రత:**
దేశంలోని ప్రజలు కలిసి ఉండటానికి, దేశ సార్వభౌమత్వాన్ని కాపాడటానికి, జాతీయ ఐక్యత తప్పనిసరి.
సమగ్రత అనే పదాన్ని 1976ల6 42వ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా ఇందిరాగాంధీ ప్రభుత్వం ప్రవేశికలో పొందుపరిచింది. సమగ్రత ప్రజల మధ్య జాతీయ భావాన్ని పెంపొందిస్తుంది.
మనదేశంలో 1970వ దశకంలో అనేక ప్రాంతాల్లో ప్రాంతీయవాదం, వేర్పాటువాదం తలెత్తాయి. వీటి ఫలితంగా సమగ్రత అనే పదాన్ని ప్రవేశికకు చేర్చారు. దీని ప్రకారం భారత సమాఖ్య నుంచి ఏ ఒక్క ప్రాంతం లేదా రాష్ట్రం విడిపోవడానిఇక వీల్లేదు. ఐక్యత, సమగ్రతల ప్రధాన లక్ష్యం వేర్పాటు వాదాన్ని ఖండించటం.

ప్రవేశిక రాజ్యాంగంలో అంతర్భాగమా ? కాదా?
ప్రవేశిక రాజ్యాంగంలో అంతార్భగమా? కాదా? అనే అంశంపై సుప్రీం కోర్టు వివిధ సందర్భాలలో వేర్వురుగా తీర్పునిచ్చింది.
బెరుబారికేసు:
బెరుబారి భారత్, పాకిస్థాన్ మధ్య ఉన్న ఒక ప్రాంతం. ఈ భాగాన్ని భారత్, పాక్ మధ్య మార్పిడి విషయంలో వచ్చిన విభేదాల విషయమై అప్పటి భారత రాష్ట్రపతి డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్ ఆర్టికల్ 143(1) ప్రకారం సుప్రీంకోర్టు సలహాలు కోరారు. ప్రవేశిక రాజ్యాంగంలో అంతర్భాగం కాదని సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది.
కేశవానంద భారతి కసు వర్సెస్ కేరళ రాష్ట్రం 1973:
ఈ కేసులో సుప్రీంకోర్టు తీర్పునిస్తూ ప్రవేశికను రాజ్యాంగంలో అంతర్భాగంగా పేర్కొంది. ఆర్టికల్ 368 ప్రకారం పార్లమెంట్ రాజ్యాంగాన్ని సవరించవచ్చునని, అయితే రాజ్యాంగ మౌలిక స్వరూపందెబ్బ తినకూడదని పేర్కొంది. న్యాయ సమీక్షను రాజ్యాంగంలోని మౌలిక అంశంగా సుప్రీంకోర్టు పేర్కొంది.

**ఎల్ఐసీ ఆఫ్ ఇండియా కేసు:**
ఈ కేసులో సుప్రీం కోర్టు తీర్పునిస్తూ ప్రవేశికను రాజ్యాంగంలో అంతర్భాగంగా పునరుద్ఘాటించింది.

**ప్రవేశికపై ప్రముఖుల వ్యాఖ్యానాలు:**
ప్రవేశిక రాజ్యాంగానికి ప్రాణం, ఆత్మ లాంటిది -డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్
ప్రవేశిక అనేది మన కలలకు, ఆలోచనలకు రాజ్యాంగంలో వ్యక్తీకరించుకున్న అభిమతం- అల్లాడి కృష్ణస్వామి అయ్యర్?

ప్రవేశిక అనేది రాజ్యాంగ నిర్మాతల ఆశయాలను, లక్ష్యాలను తెలుసుకోవడానికి ఒక తాళం చెవి లాంటిది. - జె.డయ్యర్
ప్రవేశిక అనేది రాజ్యాంగానికి కీలక సూచిక లాంటిది. అలాంటి సూచికలు సాధారణంగా పాశ్చాత్య రాజ్య వ్యవస్థలో ఉంటాయి. ఇవి భారత రాజ్యాంగంలో ఉన్నందుకు నేను పులకించి గర్వపడుతున్నాను

- ఎర్నెస్ట్ బార్కర్
ప్రవేశిక రాజ్యాంగంలో అంతర్భాగం కాదు-మహావీర్ త్యాగి
ప్రవేశిక రాజ్యాంగంలో అంతర్భాగం-డాక్టర్ బాబు రాజేంద్రప్రసాద్
ప్రవేశిక రాజ్యాంగానికి ఒక గుర్తింపు పత్రం లాంటిది-ఎమ్.ఎ.పాల్కీనా
భారత రాజ్యాంగ ప్రవేశిక అమెరికా స్వతంత్ర ప్రకటనలా రాజ్యాంగ ఆత్మ ప్రాణం, రాజకీయ వ్యవస్థ, స్వరూపం , పవిత్ర నిర్ణయాన్ని తెలియజేస్తుంది. విప్లవం తప్ప మరొకటి దీనిని మార్చలేదు- జస్టిస్ హిదయతుల్లా
రాజ్యాంగ ప్రధానాంశాల లక్షణ సారం- మధోల్కర్
ప్రవేశిక ఒక నిశ్చితమైన తీర్మానం, హామీ-జవహర్‌లాల్ నెహ్రూ.